# రామరాజ్యం తెస్తాం..!

- రాక్షస,అవినీతి ప్రభుత్వాన్ని దింపుతాము
- ప్రజలు ప్రత్యామ్నయం వైపు చూస్తున్నారు
- బిఆర్ఎస్‌లో పార్టీ నాయకులకే పథకాలు
- దళిత ముఖ్యమంత్రి హామీ ఏమైంది
- రుణమాఫీ, నిరుద్యోగ భృతి ఏమైంది
- 317 జిఓ సవరించకుంటే 30న ధర్నా చేస్తాం
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ
- సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,ఎంపి బండి సంజయ్ హాజరైన రాష్ట్ర, కేంద్ర ప్రతినిధులు, నేతలు




సమావేశంలో మాట్లాడుతున్న బండిసంజయ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి 24 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శాఖ తరపున జెపి నడ్డాకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తు కార్యాచరణపై సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈసందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాఖ తరపున జెపి నడ్డాకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తు కార్యాచరణపై సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబం మీద ప్రజలకు తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రజా సంగ్రామ యాత్రకు మహబూబ్‌నగర్‌లో విశేష స్పందన వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు నిరాశతో బాధలో ఉన్నారని, రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏ విధమైన తీర్మానాలు చేయబోతుందని ఎదురు చూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రత్యామ్నయం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని తెలంగాణ ప్రజలు ఆలోచిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్‌పార్టీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాక్షస పాలన నుండి రామరాజ్యం వైపు ప్రజలు చూస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని వర్గాలను అణిచివేస్తున్నారని, మీడియాను అణిచివేసి ధర్నా చౌక్‌ను ఎత్తివేసి రజాకార్ల పాలన కొనసాగిస్తున్నారన్నారు. సచివాలాన్ని సీఎం సౌలభ్యం కోసం నిర్మించుకున్నాడని, తన పుట్టినరోజునాడు సచివాలయాన్ని ఎలా ప్రారంభిస్తావని ప్రశ్నించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజు సచివాలయాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దళితులకు రుణమాఫీ ఇవ్వలేదని, 22 నోటిఫికేషన్స్ ఇచ్చి కేవలం 20 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చి యువతను మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ దివాలా తీసిందని, జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం ఈ రాష్ట్రంలో మద్యం ద్వారా సంవత్సర కాలంలో 40 వేల కోట్ల ఆదాయం వస్తుందన్నారు. ఒక్కో కుటుంబంపై మద్యం ద్వారా వచ్చేఆదాయం సంవత్సరానికి 50 వేల రూపాయలన్నారు. కానీ ప్రభుత్వం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. 6 లక్షల అప్పు మిగిల్చిందన్నారు. ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల అప్పు చేసిందన్నారు. అప్పుల మీద అప్పులు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఏ ఒక్కరు అప్పించే పరిస్థితి లేదని దుయ్యబట్టారు. బిజెపి పార్టీ డిమాండ్ చేసిన తరువాత రాష్ట్ర ఉద్యోగులకు కేవలం ఒక్క డిఎ ఇచ్చాడని పేర్కొన్నారు. శ్రీలం, చైనాలను పొగిడిన కెసిఆర్ ఆ వెంటనే ఆదేశాలు నాశనం అయ్యాయి. కావున కెసిఆర్ భారతదేశాన్ని పొగిడితే మనదేశం కూడా నాశనం అవుతుందన్నారు. గవర్నర్ ప్రసంగం లేకుండా కెసిఆర్ సమావేశాలు చేస్తున్నాడని, కలెక్టర్, పోలీస్ వ్యవస్థలను నాశనం అయ్యాయన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీకి జాతీయ అధ్యక్షుడు లేడని, నాయకుడికి విధి విధానాలు లేవన్నారు. ఈ దేశం గురించి ఆలోచించే పార్టీ బిజెపి అన్నారు. అగ్ర రాజ్యాల సరసన 5వ స్థానంలో మనదేశం ఉందంటే అది కేవలం నరెంద్రమోడీ వల్లే సాధ్యమైందన్నారు. స్వతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యేలోపు అంటే 2047 నాటికి మనదేశం మొదటి స్థానంలో నిలపడం మా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. నరెంద్రమోడీ నాయకత్వంలో నీతిపాలన కొనసాగుతుంటే, రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందన్నారు. దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దళితబంధు పథకం కేవలం పార్టీ నాయకుల కోసమే అని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మీ కుటుంబ సభ్యుల ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలని, అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 317 జిఒ సవరించకుంటే 30న హైదరాబాద్‌లో ధర్నాచౌక్‌వద్ద పెద్ద ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు. నీళ్లు, నిధులు, నియామకాలు జరగాలంటే బిజెపి రావాలని కోరారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం, ఇండ్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు.బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మహబూబ్‌న గర్ జిల్లాలోని మూడు అసెంబ్లీ స్థానాలు, ఒక ఎంపీ స్థానంలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాకు సైనిక్ స్కూల్ కేటాయిస్తే కనీసం స్థలం కూడా ఇవ్వలేదన్నారు. స్థానిక మంత్రి డబుల్ ఇండ్లు అమ్ముకుంటు, కుంటలు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి జిల్లా వెంట సాగిన ప్రజా సంగ్రామ యాత్రతో పార్టీకి మరింత బలం చేకూరిందన్నారు. పార్టీలో వందలాదిగా చేరారన్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ఎత్తిపోతలను పూర్తి చేస్తాం...
# సాగునీరందిస్తాం..!

**పాలమూరు,రంగారెడ్డి ఎత్తిపోతలకు ఎన్ని అవరోధాలు వచ్చిన పూర్తిచేసి నారాయణపేటకు రావాల్సిన సాగుజలాలు తరలించి సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర ఐటి పరిశ్రమలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ శాఖ మంత్రి కె.తారకరామారావు పునరుద్ఘాటించారు. మంగళవారం ఆయన నారాయణపేట జిల్లా పర్యటన సందర్బంగా స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో కలిసి జిల్లాలో 196 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఇందులో రూ. 62.10 కోట్ల వ్యయంతో శింగరం చౌరస్తా సమీపంలో నూతనంగా నిర్మించనున్న సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం, రూ. 38.50 కోట్ల వ్యయంతో ఎస్పీ కార్యాలయ భవనం, అప్పకపల్లి నుండి కోయిల్‌కొండ వరకు రూ. 56 కోట్లవ్యయంతో రెండు వరుసల రోడ్డు, ఒకకోటి వ్యయంతో సేవాలాల్ భవనం, ఒక కోటి రూపాయలు రజకులకు సకల సౌకర్యాలతో కూడిన దోబిఘాట్, రూ. 1.75 కోట్లతో ధన్వాడ తహసిల్దార్ కాంప్లెక్స్, రూ. 7 కోట్ల వ్యయంతో మరికల్ ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్ రూ. 2.90 కోట్లతో నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్, రూ. 2.90 కోట్లవ్యయంతో ధన్వాడ పోలీస్ స్టేషన్ భవనం మొత్తం (9) శిలాఫలకాలకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా నారాయణపేట మున్సిపాలిటీలో రూ. 8.65 కోట్లతో నూతనంగా నిర్మించిన వెజ్,నాన్‌వెజ్ సమీకృత మార్కెట్, రూ. 47 లక్షలతో నిర్మించిన సచ కేంద్రం, రూ. 4 కోట్ల వ్యయంతో ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దిన కొండారెడ్డిపల్లి చెరువు, రూ. 80 లక్షల వ్యయంతో నిర్మించిన సీనియర్ సిటిజన్ పార్కుకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మిని స్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ నారాయణపేట జిల్లా అయితే ఏమయితది అని అందరు విమర్శించారని, కానీ జిల్లా అయ్యాక నారాయణపేటకు నిధుల వరద పారుతుందని, ఇతర పాత జిల్లాలతో పోటీపడి అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు.**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



బహిరంగ సభకు హాజరైన ప్రజలు



**మహబూబ్‌నగర్‌బ్యూరో,జనవరి 24 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో నేడు ప్రారంభించిన సమీకృత మార్కెట్ చూసి సహచర మంత్రులు ఈర్ష్యపడే విధంగా ఆధునికంగా అన్ని హంగులతో రూపుదిద్దుకున్నదన్నారు. ఇంతకు ముందు వచ్చినప్పుడు కొండారెడ్డి చెరువుకు దారి లేకుండా వినాయక నిమజ్జనం చేసుకోలేని పరిస్థితిలో ఉంటే రూ. 4 కోట్ల వ్యయంతో నేడు ఆహ్లాదకరంగా ట్యాంక్‌బండ్ ఏర్పడిందన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు పట్టుబట్టి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించుకుంటున్నారని ప్రశంసించారు. ధన్వాడలో డిగ్రీ కళాశాల, నారాయణపేటలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల మంజూరయ్యాయన్నారు. రామాలయానికి 10 కోట్లు, ఈద్గా నిర్మాణానికి 2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మరికల్‌లో సమీకృత మండలాభివృద్ధి కార్యాలయ కాంప్లెక్స్‌కు రూ.7 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల తెలంగాణకు రావలసిన 811 టిఎంసల వాటా తేల్చుకోలేకపోతుందన్నారు. అయినప్పటికి ఉమ్మడి పాలమూరు జిల్లాలో 11 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తున్నామని తెలియజేశారు. తెలంగాణకు రావలసిన 500ల టిఎంసిల కృష్ణాజలాలు కేటాయిస్తున్నట్లు బిజెపి ప్రజాప్రతినిధులు తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలు తెలంగాణలో ఉన్నాయని పక్కనున్న కర్ణాటకలో ఎందుకు లేవని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల మంజూరు చేయలేదని కానీ అన్ని జిల్లాలతో పాటు నారాయణపేట జిల్లాకు మెడికల్ కళాశాల ఒక నర్సింగ్ కళాశాల మంజూరు చేసినట్లు తెలియజేశారు. ఈ సభకు అధ్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నట్లు వెల్లడించారు. సిరిసిల్లలో సైతం లేని విధంగా అన్ని హంగులతో ఆధునిక కూరగాయలు, మాంసాహార మార్కెట్‌ను నారాయణపేట, జిల్లాలో నేడు ప్రారంభోత్సవం చేసుకున్నామన్నారు. కోయిల్‌కొండ రామప్పకొండలో రామాలయ నిర్మాణానికి 10 కోట్లు అడిగితే రాష్ట్రమంత్రి వెంటనే మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలకు ప్రతిరోజు శుద్ధమైన తాగునీటిని అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు రూ. 27 కోట్లతో వాటర్ ట్యాంకులు నిర్మించినట్లు తెలిపారు. అడిగిన వెంటనే ధన్వాడకు ఒక డిగ్రీ కళాశాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేసినందుకు రాష్ట్రముఖ్యమంత్రికి ఐటిశాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీలకతీతంగా జిల్లాలో అభివృద్ధి ఫలాలు అందిస్తున్నామని జిల్లాలో 33629 మందికి పింఛన్లు పొందుతున్నట్లు తెలియజేశారు. రైతు పండించిన ప్రతిగింజను కొని రైతుల ఖాతాలో డబ్బులు జమచేసినట్లు

- మిగతా2లో..









## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను ఆపింది గ్రీన్ ట్రిబ్యూనల్...

-సాగునీటి ప్రాజెక్టులు ఆపాల్సిన అవసరం నాకు ఏ మాత్రం లేదు...

-నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నదే నా అకాంక్ష...

-మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో
మాట్లాడుతున్న మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:**పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఆపంది గ్రీన్ ట్రిబ్యూనల్ అని, సాగునీటి ప్రాజెక్టులు ఆపాల్సిన అవసరం నాకు ఏ మాత్రం లేదని మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నదే నా అకాంక్ష అని, నా స్థానంలో నీవు అభివృద్ధి చేస్తే సహకరిస్తా కానీ అభివృద్ధికి అడ్డుపడనని ఆయన హితవు పలికారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రివర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదని, అవి చూసుకొని అహంతో రాచరిక పాలనలా వ్యవహరిస్తూ స్థానిక ఎమ్మెల్యే వాహనంపై వెళ్తూ దళితులను తన వాహనం వెంట పరిగెత్తిస్తున్న దృశ్యం ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. మార్కండేయ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన ఫైలాన్‌ను ఎమ్మెల్యే మర్రి తొక్కి అపవిత్ర చేశాడని విమర్శించారు. 2018లో తలపెట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యంపై కాంగ్రెస్ పార్టీ ఎండబెట్టడంతో ఎట్టకేలకు ప్రాజెక్టు ఆరునెలల్లో పూర్తిచేస్తామని ప్రకటించడం కాంగ్రెస్ కార్యకర్తల విజంగా భావిస్తున్నామని తెలిపారు. మార్కండేయ ప్రాజెక్టు 2018లో ప్రకటించి ఆరు నెలల్లో పూర్తి చేసి ఉంటే ఆ ప్రాంత రైతులు నాలుగు సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధిలోకి వచ్చేవారని వివరించారు. హామీలు ఇచ్చి అమలు చేయని వాటిపై కాంగ్రెస్ పార్టీ నిత్యం పోరాడి బీఆర్ఎస్ నాయకుల మెడలు వంచి అమలు చేయిస్తామని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఆపంది కాంగ్రెస్ పార్టీ అని మంత్రి నిరంజన్‌రెడ్డి చెప్పడం ఆయన అవివేకానికి నిదర్శనమనిఇ, ప్రాజెక్టు డీపీఆర్ చూసుకోమని, అవి చూసిన తర్వాత మాట్లాడితే

- మిగతా2లో..

## కంటి వెలుగు పేదింటి వెలుగు...

- అంధత్వ నివారణకు కంటి వెలుగు - జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలతో
మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అంధత్వ నివారణకు కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. కంటి చూపును నిర్లక్ష్యం చేస్తున్న వారికి చైతన్యపర్చాలని సీఎం కేసీఆర్ ఆలోచన నుంచి పుట్టిందే కంటి వెలుగు కార్యక్రమం అని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజినపల్లి, తిమ్మాజిపేట మండలాల్లో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేసి ప్రజలకు కంటి వెలుగు ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ శరీరంలో అన్నింటి కంటే ప్రధానమని తెలిసి కూడా కంటి చూపు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ శాశ్వతంగా చూపు కోల్పోతున్న లక్షలాది మందిని చైతన్యపరిచి ఆదుకోవాలనే సీఎం కేసీఆర్ ఆలోచనల నుంచి పుట్టిందే కంటి వెలుగు కార్యక్రమం అని ఆయన కొనియాడారు. కంటి వెలుగు శిబిరాన్ని కంటి సమస్యలతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగును పకడ్బందిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు కంటి పరీక్షలు నిర్వహించిన రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట అధికారులు తదితరులు ఉన్నారు.

# సమస్యలకు నిలయంగా.. ఆరోగ్య కేంద్రం..!

- భవనం ఉన్న ప్రయోజనాలు నిల్..
- వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం...!
- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల అవస్థలు..
- అలంకారానికి అంబులెన్సు..

**ఖిల్లాఘణపురం,జనవరి 24 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న ప్రభుత్వాసుపత్రిలో గతంలో అందిస్తున్న సేవలు గుర్తించి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక కృషితో 30పడకల ఆసుపత్రిగా మార్పు చేస్తూ సామాజిక ఆరోగ్య కేంద్రంగా ఆసుపత్రికి ఉన్నతిని కల్పిస్తూ అన్ని హంగులతో సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్పు చేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్పు చేసిన ఆసుపత్రిలో నేడు సమస్యలకు నిలయంగా మారింది. గతంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న సమయంలో ఆసుపత్రిలో అధిక సంఖ్యలో సుఖప్రసవాలు, సిజరిన్ ఆపరేషన్లు చేస్తూ నాటి జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్న సేవలకు ఫిదా అయ్యి ఆసుపత్రిలోని సిబ్బందికి ప్రత్యేక నజరానాలు అందించిన ఆసుపత్రిలో నేడు సమస్యలు తాండవిస్తున్నాయి. అరకొర సదుపాయాలు ఉన్న ఆసుపత్రిలో వైద్య సేవలు విస్తృతంగా చేసిన విషయాన్ని మండల ప్రజలు గుర్తు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సరైన వైద్య సిబ్బంది లేక రోగులు అవస్థలు పడుతున్నారు. పెద్ద ఆసుపత్రి భవనమున్న ప్రయోజనం నిల్ గా మారిందని నిత్యం ఆసుపత్రికి వచ్చే రోగులు ఆరోపిస్తున్నారు. రోగులకు వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్దంది నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మండల కేంద్రంలోని శివారులో మంగళవారం ఉదయం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని తీవ్ర గాయాలతో క్షతగాత్రులు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరితే కనీసం వారికి ప్రథమ చికిత్స అందించడానికి సరైన వైద్య సిబ్బంది లేరని క్షతగాత్రుల కుటుంబ సభ్యులు వాపెయారు. సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్పు చెందడంతో 24 గంటల పాటు అందుబాటులో ఉండవలసిన వైద్యులు లేరని ప్రభుత్వాసుపత్రి సేవలపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. క్షతగాత్రులకు నామామాత్రపు వైద్య సేవలు అందించడంతో తీవ్ర గాయాలైనచోట్ల కుట్లు వేసిన రక్తం ఆగలేదని జిల్లా ఆసుపత్రి వైద్యులు కుట్లు తీసి వేసి కొత్తగా వేయడం కొసమెరుపు. ప్రమాదం జరిగి గాయాలపాలై ఆసుపత్రికి వచ్చిన వారికి వైద్య సేవలు అందించడం నిర్లక్ష్యం వహిస్తూ వైద్యులు, స్టాఫ్ నర్సులు అందుబాటులో లేరని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గాయాలపాలైన క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించడానికి కనీసం అంబులెన్సు ఉన్న డ్రైవర్ లేదని సమాధానం చెబుతూ ప్రమాదం బారిన వారిని మరింత భయభ్రాంతులను చేసే విధంగా అంబులెన్స్ అలంకారప్రాయంగా నిలిచిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలుపుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కావడం లేదని మండల వాసులు పాపోతున్నారు. ప్రభుత్వ ఆసుప్నతిలె లక్షలాది రూపాయలు వెచ్చించి మిషనరీ అందుబాటులో ఉంచిన వాటిని ఉపయోగంలోకి తీసుకురాకపోవడంతో నిష్ప్రయోజనంగా మారయి. ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేసిన అనంతరం సుమారు 14మంది సిబ్బందిని ఏర్పాటు చేసిన వైద్యులను కేటాయించకపోవడంతో ప్రభుత్వాసుపత్రిలో సామాజిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి వైద్య సేవలు అందడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం మరమ్మత్తుల్లో ఉండడంతో పీహెచ్‌సీ సిబ్బంది సీహెచ్‌సీ భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు. పీహెచ్‌సీ కి ఇద్దరు డాక్టర్లు ఉన్న కంటి వెలుగు కార్యక్రమంలో ఉండడంతో ప్రభుత్వాసుపత్రిలో ఓపీ సేవలు అందించడానికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ప్రభుత్వంలోని పెద్దలు ప్రభుత్వాసుపత్నతుల గురించి గొప్పలు చెబుతున్న క్షేస్త్రాయిలో సరైన వసతులు లేకపోవడంతో ప్రభుత్వ ఆకాంక్షలు నెరవేరడంలేదని ప్రచారంలో ఉంది. ప్రభుత్వాసుపత్రికి అంబులెన్సు సౌకర్యం ఉన్న కనీసం చేరవేయడానికి డ్రైవర్లు లేకపోవడం వాహనాలు నడపడానికి కావలసిన ఇందనాన్ని అందజేయకపోవడం ప్రభుత్వ వైఫల్యంగా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ప్రభుత్వ భవనం ఆకర్షణీయంగా ఉన్న పేరు గొప్ప ఊరు దిబ్బగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రం ఏర్పడిన అనంతరం వైద్యు సేవలు మెరుగుపడాల్సి ఉందని విద్యావంతులు పేర్కొన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఉన్న వైద్య సిబ్బంది కోసం ఏజెన్సీ వారు నియామకాలు చేపట్టిన వారికి ఎలాంటి వైద్య సేవలు అందించే అవకాశం లేకపోవడం గమనార్హం, పేద మధ్యతరగతికి చెందిన రోగులే ప్రభుత్వాసుపత్రికి అధికంగా వస్తుంటారు. వారు ఆర్థికంగా పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులదేనని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ప్రమాదాల బారిన క్షతగాత్రులకు వైద్య చికిత్సలు అందించాల్సిన అవసరం ఉందని రోగుల బంధువులు ఆకాంక్షించారు.

### డాక్టర్ అందుబాటులో లేకపోవడం ఇబ్బందికరం
**బాధిత కుటుంబ సభ్యుడు నాగరాజు**

మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ప్రమాదానికి గురైన శేషయ్య కుటుంబ సభ్యులు నాగరాజు మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ 24 గంటల పాటు అందుబాటులో లేకపోవడం బాధాకరమని ప్రమాదానికి గురైన శేషయ్య కుమారుడు నాగరాజు తెలిపారు. కనీసం అందుబాటులోకి అంబులెన్స్ లేకపోవడం బాధిత కుటుంబాలకు తీవ్ర అభద్రతాభావం ఏర్పడుతుందని అన్నారు. సకాలంలో ఆసుపత్రిలో డాక్టర్ ఉంటే ప్రథమ చికిత్స సజావుగా జరిగేదని అన్నారు. కిందిస్థాయి సిబ్బంది గాయానికి కుట్లు వేయడం వల్ల చాలా ప్రమాదకరం అయిందని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో 24 గంటల పాటు డాక్టర్ ఉండాలని ఆకాంక్షించారు.

### సమస్యపై సమాధానం దాటవేత
**మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్**

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో నవంన్యలపై మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్‌ను వివరణ కోరగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత ఉందని పై అధికారులను వివరణ కోరాలని అన్నారు. పిహెచ్‌సి డాక్టర్లు కంటి వెలుగు కార్యక్రమంలో ఉన్నందున సకాలంలో ప్రభుత్వాసుపత్రికి చేరుకోలేకపోయామని అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో కింది స్థాయి సిబ్బంది నియమించిన డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు.







ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరుపయోగంగా ఉన్న అంబులెన్స్

నేలపై క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేస్తున్న దృశ్యం



## ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ వెంకట్రావు, జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో విద్యార్థులకు జిల్లాస్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన, ఉపన్యాసంలో పోటీలలో భాగంగా జూనియర్స్ విభాగంలో ఎన్నికల ప్రక్రియలో గుణాత్మక మార్పు అనే అంవంపై, సీనియర్స్ విభాగంలో భారత ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య పటిష్టతలో యువత పాత్ర అంశంపై విద్యార్థులు వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచారు. ఉపన్యాస విభాగంలో సీనియర్స్ విభాగంలో కె. శిరీష జడ్పీహెచ్ఎస్ మునిమోక్షం, బి. శివకుమార్ జడ్పీహెచ్ఎస్ నసరుల్లాబాద్, శ్రావణి జడ్పీహెచ్ఎస్ కర్వెన విజేతలుగా నిలిచారు. జూనియర్స్ విభాగంలో రాకేష్ జడ్పీహెచ్ఎస్ బాదేపల్లి, కె. అనిత కెజిబివి మహ్మదాబాద్, డి. అరుణ్‌కుమార్ జడ్పీహెచ్ఎస్ ఎదిర వ్యాసరచన పోటీల్లో జూనియర్స్ విభాగంలో జి. నవీన్ జడ్పీహెచ్ఎస్ పెద్దఅదిరాల, వైష్ణవి జడ్పీహెచ్ఎస్ కోడ్గల్, తేజస్విని కెజిబివి రూరల్ మహబూబ్‌నగర్, సీనియర్స్ విభాగంలో వ్యాసారచన పోటీల్లో జె. సురేష్ పెద్ద అదిరాల, నవ్యశ్రీ జిహెచ్ఎస్ పోలీస్ లైన్, కె. అనురాధ ప్రభుత్వ జిహెచ్ఎస్ మహబూబ్‌నగర్ విజయం సాధించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సమన్వయ అధికారి బాలుయాదవ్, బైకాని సాంఘిక శాస్త్ర ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు చెన్నప్ప, శ్రీనివాస్, ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఇబ్రహీం, వెంకటయ్య, అంజిలయ్య, బాలరాజు, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



## కుమ్మర సంఘం నూతన కార్యవర్గ కమిటి ఎన్నిక..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త :**జడ్చర్ల నియోజకవర్గంలోని చంద్ర గార్డెన్స్‌లో మంగళవారం జరిగిన జడ్చర్ల నియోజకవర్గం కుమ్మర సంఘం నూతన కార్యవర్గ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గ కమిటిని జడ్చర్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు కం చుకోట ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా కమిటి సమక్షంలో నూతన జడ్చర్ల నియోజకవర్గం కమిటి గౌరవ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్, నియోజకవర్గ కమిటి అధ్యక్షుడిగా కుమ్మరి కొండల్ (కిరణ్), జడ్చర్ల నియో జకవర్గం కుమ్మరి సంఘం అసోసియేషన్ అధ్యక్షుడిగా లక్ష్మినారాయణ (కన్నా), నియోజకవర్గ ప్రధా న కార్యదర్శిగా కుమ్మరి గోపాల్, సంయుక్త కార్యదర్శిగా ప్రవీణ్, కోశాధికారిగా బాలరాజు, నియోజ కవర్గ యువత అధ్యక్షుడిగా రవితేజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జడ్చర్ల కౌన్సిల ర్లు కుమ్మరి రాజు, లత, నవనీత, జిల్లా కుమ్మరి సంఘం గౌరవాధ్యక్షుడు రామచంద్రయ్య, జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప, కోశాధికారి రవిశేఖర్, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కమిటి సభ్యులు కుమ్మరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పైలాన్ శుద్ధికి వాడిన నీళ్లు కాంగ్రెస్ తెచ్చినవే..

**బిజినేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :** మార్కండేయ రిజర్వాయర్ పైలాన్ శుద్ధికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి వాడిన ఎంజి కెఎల్ఐ కాలువలోని కృష్ణమ్మ నీళ్లు కాంగ్రెస్ తెచ్చినవేనని నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు కొడిదల రాము అన్నారు. మండల కేంద్రంలోని నేతాజీ యూత్ భవనంలో మంగళవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత గిరిజన నాయకులపై హత్యాయత్నం చేసిన బిఆర్ఎస్ నాయకులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని వారికి సంఘీభావంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ విజయవంతం కావడంతో బిఆర్ఎస్ నాయకుల గుండెల్లో దడ మొదలైందని అన్నారు. ప్రజాభిమానం కోల్పోతున్నామనే పస లేని విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బిజినేపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పూలమాల వేసేందుకు సిద్ధమైన శాంతి భద్రతల దృష్ట్యా పోలీసులు ఆయనను కాన్వాయ్ నుండి దిగనివ్వలేదన్న విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు మరవద్దన్నారు. అంబేద్కర్ ఏ ఒక్క కులానికి చెందిన వ్యక్తి కాదని ప్రపంచంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయులని కొనియాడారు. నాగర్‌కర్నూల్ బిడ్డగా టిపిసిసి అధ్యక్షుడిగా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే కాకుండా ముఖ్యమంత్రిగా అత్యుత్తమ పరిపాలన అందిస్తాడని అన్నారు. తప్పులు ఆరోపణలుచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బిజినేపల్లి ఉపసర్పంచ్ మిద్దె రాములు, వాల్యానాయక్, నెల్లకంటి గోపాల్‌రెడ్డి, కత్తె ఈశ్వర్, మిద్దె సూరి, పాష, కుర్మయ్య ఉన్నారు.



## రెగ్యులర్ డాక్టర్స్‌ని నియమించాలి..

**అమరచింత, జనవరి 24 ప్రభాతవార్త :** అమరచింత మండల కేంద్రంలో గత 6సంవత్సరాల నుండి కొనసాగుతున్న ప్రభుత్వ ప్రైమరీ హెల్త్ సెంటర్ డీఎమ్ఆర్ లో రెగ్యులర్ డాక్టర్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సరైన మందులు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. అమరచింత మండలానికి చుట్టుముట్టు గ్రామాల నుండి ప్రజలు సంఖ్యలో హాస్పిటల్ కు వస్తున్న ఇక్కడ రెగ్యులర్ డాక్టర్స్ లేనందున ప్రజలు చాలా కష్టాలకు గురివ్వుతున్నారని తెలిపారు. ఒక్క అమరచింత టౌన్ లోనే దాదాపు 20వేల లకు పైగా జనాభా ఉందని ఇంత జనాభ ఉన్న టౌన్‌లో ప్రభుత్వ హాస్పిటల్‌లో 24గంటలు వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. గర్భిణీ స్త్రీలకు, ఎంబీబీఎస్ డాక్టర్స్ ను నియమించాలని కోరారు. అలాగే ఫార్మసిస్ట్, నర్సులను వైద్య సేవలకు సరిపడేటట్లు నియమించాలన్నారు. డెలివరీలు ఇక్కడే చేసేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఆసుపత్రి ఎమ్ఎల్‌హెచ్‌పీ డాక్టర్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎమ్ఎల్) ప్రజాపందా పార్టీ వనపర్తి డివిజన్ నాయకులు సీ.రాజు, మండల కార్యదర్శి కె.రాజన్న, పట్టణ కార్యదర్శి ఎ.సామెలు, మండల నాయకులు కురుమన్న, ఆంజనేయులు, మన్నెప్ప, భక్తరాజు, ఎల్.నాగరాజు, జిలానీ, భీమన్న, ఎస్.విజయ్, మహిమూద్, పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## కల్లుగీత కార్మిక సంఘం కాలమాన పత్రికావిష్కరణ..

**వనపర్తి టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం కాలమాన పత్రికను వనపర్తి గౌడ సంఘం అధ్యక్షుడు బండారు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి ఎ.సురేష్ గౌడ్, ఎ.జనార్ధన్ గౌడ్, పి.కృపానంద్ గౌడ్, రాజు గౌడ్, వనపర్తి గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రామస్వామి గౌడ్ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య గౌడ్, వెంకటస్వామి గౌడ్, రామన్‌గౌడ్, రవీందర్ గౌడ్ పాల్గొని పత్రికావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలోని గీతా పారిశ్రామిక సహకార సంఘాల, టీఎఫ్‌టీలు కలసికట్టుగా మన కులవృత్తిని పటిష్టం చేసుకొని ఐక్యంగా నడుచుకోవాలని ఇకముందు జిల్లాలోని ఏ గౌడ కుటుంబానికి సంఘం పరంగా గాని, వ్యక్తిగత సమస్యలు గానీ ఉంటే మా వంతుగా మీ వెంట ఉండి మన సమస్యల పరిష్కారానికి వనపర్తి జిల్లా గౌడ సంఘం ముందుంటుందని ఆయన తెలిపారు. జిల్లాలోని ఎన్ని కుల సంఘాలు ఉన్న కులానికి మచ్చ తేకుండా మన మనుగడకు ముప్పు వాటిల్లకుండా ఉండాలని ఇకముందు గౌడ ఐక్యత కోసం కృషి చేస్తామని వారు తెలిపారు.



## బాలికలపై వివక్ష వీడితేనే మెరుగైన సమాజం..

### మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.రవికుమార్

**వనపర్తి రాజీవ్‌చౌక్, జనవరి 24 ప్రభాతవార్త :** బాలికలపై వివక్ష వీడితేనే మెరుగైన సమాజం రూపుదిద్దుకుంటుందని వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి బి.రవికుమార్ అన్నారు. మంగళవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకోని వనపర్తి పట్టణంలోని రాక్ ఉడ్స్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కుటుంబంలోని బాలబాలికలను తల్లిదండ్రులు సమానదృష్టితో చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మారుతున్న సామాజానికి అనుగుణంగా పిల్లలను అన్ని రంగాల పట్ల తీర్చిదిద్దాలని సూచించారు. మహిళలపై నేటికి వివక్షత కొనసాగుతుండడం బాధించే అంశమని అన్నారు. వారికి ఉద్యోగాలు, వేతనాలు సమాన స్థాయిలో కల్పించి ప్రోత్సహించాలని సూచించారు. పిల్లలతో నైతిక విలువలు పెంపొందించాలని సూచించారు. పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించడంతో పాటు జాతీయ సమైఖ్యత సేవాభివం అలవడేలా తయారు చేయాలన్నారు. విద్యార్థుల లక్ష్యాన్ని నిర్దేశించుకొని అంకిత భావంతో లక్ష్య సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వాతి, వైస్ ప్రిన్సిపల్ అనిత, సిబ్బంది రాధమణి, రాము, తిరుపతయ్య, అల్లెన్న, న్యాయవాదులు ఉత్తరయ్య, కృష్ణయ్య, త్రినాద్, లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా శివపార్వతుల,సీతారామకళ్యాణ మహోత్సవం..

**దేవరకద్ర, జనవరి 24 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారి అష్టమవార్షిక బ్రహ్మోత్స వాలు మంగళవారం కూడ ఘనంగా కొనసాగాయి. ఉత్సవాలలో భా గ ంగా శివపార్వతుల,సీతారామకళ్యాణ మహోత్సవాన్ని కన్నులపం దువలా నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు,సన్నాయివాయి ద్యాల మద్య ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే త లంబ్రాల ఘట్టాన్ని కూడ నిర్వహించారు. పురోహితుల వేదమంత్రా ల మద్య అమ్మవార్ల మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అశేష జనావళి తిలకిస్తుండ ఈ పవిత్ర ఘట్టాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది అమ్మవారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏ డాది కూడ ఈ నెల 22న అమ్మ వారి బ్రహ్మోత్సవాలను దేవస్థానం నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతుల అధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానాన్ని విధ్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు. ఈ ఉత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో హాజరవు తారు. ఉత్సవాల చివరిరోజు మహబూబ్‌నగర్ కు చెందిన హరిబాబు కుటుంబసభ్యుల అధ్వర్యంలో భక్తులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### - లక్ష్మీపల్లిలో కొనసాగుతున్న శ్రీ కనకదుర్గాదేవి బ్రహ్మోత్సవాలు



అమ్మవారికి మంగళసూత్రధారణ నిర్వహిస్తున్న దృశ్యం



మంగళసూత్రాన్ని చూయిస్తున్న పురోహితుడు



దేవతామూర్తులను తీసుకవస్తున్న భక్తులు

**వైభవంగా పల్లకిసేవ...** శ్రీ కనకదుర్గాదేవి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు అమ్మవారి సన్నిధిలో పల్లకిసేత పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. అలాగే సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే పుణ్యాహవచనం,పంచగవ్యప్రాశన,గోపూజ. సమస్రనామా ర్చన,మండపారాధన,అంకురార్పణం, ధ్వజారోహణం,అగ్నిమథనం,గణపతిహోమం,ఉయ్యాలసేవ,నీరాజనం,పల్లకిసేవ,పూర్ణాహుతి,వాస్తుహోమం,నీరాజనం,మంత్రపుష్పం,దర్బారుసేవ తదతర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం నిర్వ హకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతులతో పాటు గ్రామ స్థులు,పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతులు, దేవస్థానం కమిటి సభ్యులు తెలిపారు.

# గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు పక్కదారి..

### యథేచ్ఛగా హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో వినియోగం

**గండీడ్, జనవరి 24 ప్రభాతవార్త :** గృహావసరాలకు వినియోగించాల్సిన వంటగ్యాస్ పక్కదారి పడుతుంది. గండీడ్, మహ్మదాబాద్ మండల కేంద్రాలు ప్రధాన గ్రామాలు వ్యాపార పరంగా దినదినాభివృద్ధి చెందుతున్నాయి. హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లు, తినుబండారాల దుకాణాల నిర్వాహకులు వాణిజ్య సిలిండర్లు వినియోగించాల్సి ఉండగా వాటి ధర ఎక్కువగా ఉండడంతో ప్రభుత్వ రాయితీపై ఇచ్చే గృహ వినియోగ సిలిండర్లు వాడుతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన పౌరసరఫరాల శాఖ అధికారులు ఆ దిశగా దృష్టి సారించడం లేదు. మండలంలో పెద్ద మొత్తంలో మూడు ఏజెన్సీల పరిధిలో 18 వేల గృహావసరాల కలెక్షన్లు ఉన్నాయి. వీటిలో దీపం ఉజ్వల పథకం, సిఎస్ఎ జర్నల్ కలెక్షన్లు ఉన్నాయి. ఈ కలెక్షన్ సిలిండర్లను ప్రభుత్వం రూ.200లు మిగతా వాటికి రూ. 40ల చొప్పున రాయితీ ఇస్తుంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఒక్క వినియోగదారునికి ఏడాదికి 12 చొప్పున సిలిండర్లు అందజేస్తుంది. నలుగురు సభ్యులు ఉన్న కుటుంబంలో ఒక్క సిలిండర్ నెల నుండి రెండు నెలలు వస్తుంది. అంటే ఏడాదికి ఆరు నుండి తొమ్మిది వరకు మాత్రమే వాడుతున్నారు అదే గ్రామీణ ప్రాంతాల్లో ఉజ్వల కలెక్షన్ ఉన్న పేదలు అయితే కట్టెలు కూడా వాడుతుంటారు కాబట్టి ఆరు సిలిండర్లు కూడా వినియోగించరు. ఏజెన్సీ నిర్వాహకులు సిలిండర్ సరఫరా చేసే బాయ్స్ మిగిలిన వాటిని పక్కదారి పట్టిస్తున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు కూడా తెలిసిన వారి పేరిట గృహావసరాల సిలిండర్లను తీసుకుని వినియోగిస్తున్నారు. 14.2 కిలోల గ్యాస్ ఉన్న గృహ వినియోగ సిలిండర్లు రూ. 118.50 పైసలు ఉండగా అదే కన్వర్షన్ సిలిండర్ 19 కిలోల దానికి రూ. 2100 ఉంది. దీంతో వ్యాపారులు డెమొస్టిక్ సిలిండర్లపై రూ. 200ల నుంచి రూ.300ల వరకు అదనంగా ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు.




వ్యాపార సముదాయాల్లో గృహ వినియోగదారుల సిలిండర్లు వాడుతున్న దృశ్యం

**తనిఖీలు శూన్యం...** గృహ వినియోగ సిలిండర్ పక్కదారి పట్టడం పట్ల కూడా కట్టడి చేయాల్సిన అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తుంది. దీంతో మండలంలో దందా బాహాటంగానే కొనసాగుతుంది. హోటళ్లు, రెస్టారెండ్లు, టిఫిన్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో అధిక మొత్తంలో డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఎప్పుడో అడపా దడపా తనిఖీలు చేసి వెళ్తున్నారు తప్ప చర్యలు మాత్రం శూన్యం.

# భారత భవితవ్యాన్ని నిర్ణయించే బాధ్యత బాలికలదే...

### - లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరి, సీనియర్ సివిల్ జడ్జీ జి.సబిత

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:**భారత భవితవ్యాన్ని నిర్ణయించే బాధ్యత బాలికల భుజాలపైన ఉందని లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరి, సీనియర్ సివిల్ జడ్జీ జి.సబిత అన్నారు. మంగళవారం మధ్యాహ్నం నాగర్కర్నూల్ బాలికల జూనియర్ కళాశాల పరిధిలో హైకోర్టు ఆదేశాల మేరకు జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరి సీనియర్ సివిల్ జడ్జీ సబిత మాట్లాడుతూ భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 1996 జనవరి 24 భారత తొలి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజును జాతీయ బాలికల దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ భవాని, లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్‌గుప్త, ఏజీఎం శ్యాంప్రసాద్, న్యాయవాదులు రాంచందర్, రాజశేఖర్, బంగారయ్యగౌడ్, జగదీశ్వర్, కమిటీ సభ్యులు కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ, విద్యార్థినులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరి, సీనియర్ సివిల్ జడ్జీ జి.సబిత

# పాలెం డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు

**బిజినేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :** ఈనెల 26న జరుపుకునే 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా బిజినేపల్లి మండలం పాలెంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపల్ డా.పెబ్బేటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కబడ్డి, వాలీబాల్, క్రికెట్, పరుగుపందెం, ఖోఖ, టెన్నికాయిట్, చెస్, క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి పుష్పాల శ్రీనివాస్‌గౌడ్, గ్రామ సర్పంచ్ గోవిందు లావణ్యలు హాజరై ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్, ప్రిన్సిపాల్‌తో కలిసి విద్యార్థులతో మాట్లాడుతూ, పాలెం డిగ్రీ కళాశాలలో కొన్నివేల మంది విద్యార్థులు చదువుకుని వివిధ రకాల హోదాల్లో పని చేస్తున్నారని, చాలామంది ఉద్యోగ విరమణ పొందారని గుర్తు చేశారు. కళాశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడు నీడగా నిలుస్తానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డా. పెబ్బేటి మల్లికార్జున్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు రెండు రోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు. ఈ రెండు రోజుల పాటు జరిగే ఆటల పోటీలను అధ్యాపకులు కృష్ణయ్య, నాగరాజు, రామకృష్ణ, రవికుమార్, నాగలింగం, రమేష్, శివ, రాధాకుమారి, సుష్మ జడ్జిలుగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. పాలెం డిగ్రీ కళాశాలలో ఉన్న చక్కటి వాతావరణం విద్యార్థులకు ఏ కళాశాలలో దొరకదని అన్నారు. మా కళాశాలలో ఎక్కువ మొత్తంలో సైన్స్ పరికరాలు, లైబ్రరీలో పుస్తకాలు, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారని చెప్పారు. విశాలమైన క్రీడా ప్రాంగణం విద్యార్థులకు అందుబాటులో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం యాదగిరి, హమీద్ తదితరులు పాల్గొన్నారు.



పాలెం డిగ్రీ కళాశాలలో క్రీడలాడుతున్న విద్యార్థులు

# ఎత్తిపోతలను పూర్తి చేస్తాం.. సాగునీరందిస్తాం..!

మొదటిపేజీ తరువాయి భాగం...

తెలియజేశారు. జిల్లాలో ఆరోగ్య పరంగా ఎంతో అభివృద్ధి సాధించిందని 100 పడకల చిన్నపిల్లల ఆసుపత్రి సెంటర్ నడుస్తున్నట్లు తెలిపారు. ఆర్‌టిసి నుండి తీసుకున్న స్థలానికి బదులుగా మరికల్‌లో అంతే స్థలం కేటాయించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా రూ. 11 కోట్ల నిధులతో స్టేడియం గ్రౌండ్ నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం మహిళా సమాఖ్యలకు రూ. 1.55 కోట్ల బ్యాంక్ లింకేజ్ చెక్కును మంత్రి చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ వనజమ్మ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహం, గద్వాల జడ్పీ ఛైర్మన్ సరిత, మున్సిపల్ ఛైర్మన్ గందె అనసూయ, వైస్ ఛైర్మన్ హరినారాయణ్ భట్టాడ్, జడ్పీటిసిలు, ఎంపిపిలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను ఆపింది గ్రీన్ ట్రిబ్యూనల్...

మొదటిపేజీ తరువాయి భాగం...

బాగుంటుందని హితవు పలికారు. ఆ ప్రాజెక్టు కేవలం తాగునీరుకే అని తప్పుడు నివేధిక ఇవ్వడం వల్ల ఎన్జీటీ(నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్) ఆపిందని తెలిపారు. అనంతరం డీసీసీ జిల్లా అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ హాత్‌సే హాత్ జోడో... భారత్ జోస్ కార్యక్రమాన్ని జనవరి 26 నుంచి మార్చి 26 వరకు ఉంటుందని, కార్యక్రమాన్ని ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, తాదూర్ జెడ్పీటీసీ రోహిణి, గోవర్థన్‌రెడ్డి, కౌన్సిలర్ సుల్తానా, మాజీ ఎంపీపీ కోటయ్య, మున్సిపల్ నాయకులు తిమ్మాజిపేట పాండు తదితరులు ఉన్నారు.

# పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్:ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి24,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌కు చెందిన యాదయ్య చికిత్స నిమిత్తం రూ.2లక్షల ఎల్‌వోసీని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు. పంజాగుట్ట నిమ్స్‌లో చికిత్స పొందుతున్న యాదయ్యకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని పేర్కొన్నారు. ఆపత్కాలంలో అండగా నిలుస్తుందన్నారు. ఈ మేరకు ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## మన్యంకొండ హుండీ లెక్కింపు

**దేవరకద్ర, జనవరి 24 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.51లక్షల 22వేల904 ల ఆదాయం వచ్చింది. ఈ హుండా కేవలం 6నెలలది. సోమవారం ఉదయం 10గంటలకు ప్రారం భమైన హుండీ లెక్కింపు రాత్రి 8లకు ముగిసింది. ఈ కార్యక్ర మంలో దేవస్థానం చైర్మెన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధు సూధన్‌కుమార్, ఈఓ శ్రీనివాసరాజు, ఇన్స్‌పెక్టర్ వీణాధరి, పర్యవేక్షకులు నిత్యాతనందచారి, మాజీ పాలక మండలి సభ్యులు కిన్నెరశేఖర్, శ్రీనివాసులు, రాజేందర్‌రెడ్డి, ఏపిజివిబి బ్యాంకు మేనేజర్ గోవిందరెడ్డి, చెన్నకేశవులు, రాఘవాచారి, గౌరి, రమ్య, విజయకుమార్, హనుమప్ప, రమేశ్‌బాబు, మహేశ్‌లతోపాటు సత్యసాయి సేవాట్రస్టు సిబ్బంది, ఆలయఅర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప ఆలయానికి సిసి కెమెరా వితరణ..

**మూసపేట, జనవరి 24 ప్రభాతవార్త :** మూసపేట మండల కేంద్రంలోని సంకల్పసిద్ధి హరిహర అయ్యప్ప క్షేత్రానికి వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం ఆకునోనిపల్లి తండాకు చెందిన మూడవత్ శంకర్ రూ. 60 వేలు విలువచేసే ఐపి సిసి కెమెరాలను మంగళవారం ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. అలాగే మహబూబ్‌నగర్ మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కోట్ల జంగిరెడ్డి అయ్యప్ప ఆలయ అభివృద్ధి కోసం రూ. 11 వేలు అంజేశారు. కార్యక్రమంలో సంకల్పసిద్ధి అయ్యప్పసేవా సంస్థ అధ్యక్షులు ఎన్. తిరుపతయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి జంగం మధు, గౌరవాధ్యక్షులు విశ్వేశ్వర్, భాస్కర్‌గౌడ్, కొండయ్య, కొంగరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎం అదుపుతప్పి గేదెలను ఢీకొట్టడంతో రెండు గేదెలు అక్కడికక్కడే మృతి

**గద్వాల టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :** గద్వాల మండలం అనంతపూర్ స్టేజీ సమీపంలో మంగళవారం ఉదయం కోళ్ల లోడుతో వెళ్తున్న డీసీఎం అదుపుతప్పి గేదెలను ఢీకొట్టడంతో రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. డిసిఎం డ్రైవర్‌కు గాయాలు కావడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## ఘనంగా జమ్ములమ్మ దేవి ఉత్సవాలు..

**అమరచింత, జనవరి 24 ప్రభాతవార్త :** అమరచింత పురపాలక శివారులో వెలసిన శ్రీ జమ్ములమ్మదేవి ఉత్సవాలు మంగళవారం భక్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. శ్రీ జమ్ములమ్మ దేవికి వెండి, బంగారు ఆభరణాలతో అలంకరించారు. అనంతరం దేవాలయ పూజారి నరసింహులు అభిషేకం నిర్వహించారు. భక్తులు శ్రీ జమ్ములమ్మ దేవికి చీరలు, గాజులు, బొట్టు పూలమాలలు వేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీజమ్ములమ్మ దేవి ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.



## సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపికైన విద్యార్థినిని సన్మానించిన కలెక్టర్

**రాజాపూర్, జనవరి24 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గల అగస్య విద్యాలయం పాఠశాల కు చెందిన విద్యార్థిని డి.వైధిలి బాటిల్ బ్రిక్ అంశంలో జాతీయ స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపికై నందున అగస్య పాఠ శాల విద్యార్థి మైథిలి ని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ వెంకట్రావు సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జైసురెందర్‌గౌడ్, ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, బాలకృష్ణ పాల్గొన్నారు.



## మూసాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్ ఎన్నిక

**మూసాపేట, జనవరి24 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మూసాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. మూసాపేట మండల కేంద్రానికి చెందిన శెట్టి చంద్రశేఖర్ రెండోసారి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండా రాజేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కొమిరెడ్డిపల్లి ఎంపిటిసి సంతోషి, సింగిల్ విండో డైరెక్టర్లు రామ్‌కుమార్ యాదవ్, మూసాపేట ఉపసర్పంచ్ తాజొద్దీన్, జానంపేట మాజీ ఎంపిటిసి కృష్ణయ్య, ఎండి గౌస్, శివ, రాము, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## జంగిలి సావు ఉర్సుకి హాజరైన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు వీరబాబు

**ధరూర్, జనవరి 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామంలో జరిగిన శివ ఆహ్వానం మేరకు జంగిలి సావు ఉర్సు సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు విందుకు హాజరయ్యారు. అలాగే నెట్టెంపాడు గ్రామ ప్రజలపై జంగిలిసావు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, అంజి, ప్రసాద్, రాజేష్, బాలు, రాముడు, నరేష్ పాల్గొన్నారు.

## దిమ్మె, శిలాఫలకాలను కూల్చిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి



డా.బాలకిష్టయ్య విగ్రహాన్ని పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

**వనపర్తి టౌన్,జనవరి 24 ప్రభాతవార్త:** ప్రజా డాక్టర్, మాజీ ఎమ్మెల్యే బాలకిష్ట య్యను అవమానపరిచే విధంగా ఉద్దేశ పూర్వకంగా విగ్రహం ప్రతిష్టించిన తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్లు ఉన్న శిలాఫలాకని కూల్చిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీడీపీ పార్టీ డిమాండ్ చేసింది. బాలకిష్టయ్య డాక్టర్‌గా తన జీవితాంతం సేవలు అందించిన కమాన్ చౌరస్తాలో విగ్రహం ఉండాలని ఆయన అభిమానులు, స్నేహితులు, ప్రజలు కోరడంతో రావుల చంద్రశేఖర్ రెడ్డి తెలుగుదేశం నాయకులు డా.బాలకిష్టయ్య విగ్రహాన్ని ఆనాటి మంత్రులచే ఏర్పాటు చేస్తూ విగ్రహప్రతిష్టకు సహకరించిన అందరి పేర్లు ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇది గిట్టని వారు చాలా సంవత్సరాలుగా అక్కడ విగ్రహం ఉండరాదని ఆటంకాలు సృష్టిస్తున్న ప్రజలు మద్దతు ఇవ్వడం వల్ల ఏమి చేయలేక విగ్రహాన్ని అవమానించే విధంగా చేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రభుత్వం స్పందించి విచారణకు ఆదేశించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నందిమల్ల అశోక్, ఎం.బాలు నాయుడు, బండారు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పాములు ఆడించే వారి నుండి నాగుపాములు స్వాధీనం



పాములు ఆడించే వారిదగ్గర నుండి పాములను స్వాధీనం చేసుకుంటున్న కృష్ణ సాగర్

**వనపర్తి టౌన్,జనవరి 24 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర కర్నూలు జిల్లాకు చెందిన ముగ్గురు వ్యక్తులు రెండు పెద్ద నాగుపాములను బందించి వాటి కోరలు తొలగించి రోడ్లపై ప్రదర్శన ఇస్తున్నారన్న సమాచారాన్ని తెలుసుకున్న కృష్ణసాగర్ వారి దగ్గర ఉన్న పాములను స్వాధీనం చేసుకున్నారు. కృష్ణ సాగర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు చెందిన ముగ్గురు వ్యక్తులు పాములను ఆడిస్తూ వారి దగ్గర తెచ్చుకున్న గంధం పొడిని రైతులకు, ప్రజలకు ఇస్తూ పాము కరిచినప్పుడు లేదా పాము మీ సమీపంలో కనిపించిన ఈ గంధం చెక్కపొడి మన దగ్గర ఉంటే పాములు కరవని మన ఇండ్ల దగ్గరకు రావని చెప్పి వారిని మోసం చేస్తూ వారి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న మాయగాళ్ల దగ్గర ఉన్న 3పాములను స్వాధీనం చేసోని అడవిశాఖ అధికారుల సూచన మేరకు సురక్షితమైన అడవిప్రాంతంలో వదిలేస్తానని తెలిపారు. ఇలాంటి మాయగాళ్ల మాటలు నమ్మి ఎవరికైనా ప్రమాదవాశత్తు పాములు కరిచనచో ఆసుపత్రికి చేరుకోని చికిత్స చేయించుకోవాలని కోరారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ సైన్స్ కళాశాలలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. ఉమన్ ఎంపర్మెంట్ ఆధ్వర్యంలో మహిళా అధ్యాపకులు, విద్యార్థులు బేటి బాచావో బేటి పడావో అంటూ వివిధ రకాల చిత్రపటాలను కళాశాలలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాలికలకు చదువు ఎంతో ముఖ్యమని, చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని, ప్రస్తుత సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ముందుకు ఎదుగుతుండటం మంచి శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు ఉమాదేవి, వనిత, శైలజ, అనిత దితరులు ఉన్నారు.

## రజకుల భవన నిర్మాణానికి స్థలం కేటాయించిన మంత్రి



స్థల పరిశీలన చేస్తున్న జిల్లా రజకులు

**వనపర్తి టౌన్,జనవరి 24 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో రజక సంఘం భవనం కొరకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వెనక ఉన్న ప్రభుత్వ భూమి 10గుంటల స్థలం 411 సర్వే నెంబర్‌లో నేడు తహసిల్దార్ రాజేందర్ సర్వేయర్ భాస్కర్ రజక సంఘం అధ్యక్షులు జీజే శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు విజయ్ ఆధ్వర్యంలో స్థలం పరిశీలించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి నీళ్ల నిరంజన్ రెడ్డి లకు జిల్లా రజకుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రజక సంఘం గౌరవాధ్యక్షులు జేజీ శ్రీనివాసులు మాట్లాడుతూ మా కుల సంఘానికి భవనానికి స్థలం కేటాయించిన మన మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. మంత్రి వెంట జిల్లా రజకులం అందరం ఉంటామన్నారు. ప్రభుత్వ కుల సంఘాలకు భావనాలకు స్థలు కేటాయించడం ధన్యవాదాలు అన్నారు. స్థలం అడిగిన వెంటనే మంత్రి నిరంజన్ రెడ్డి కేటాయించడం పట్ల రజకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పాపన్న, కన్వీనర్ వెంకటరాములు,కొండయ్య,గౌరవా సలహాదారులు ప్రవీణ్, పాలకొండ సత్య నారాయణ, బాలస్వామి, ఆంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి నిరంజన్‌రెడ్డి రాక

**శ్రీరంగాపురం,జనవరి 24 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, సింగిల్‌విండో గోదాం, శ్రీరంగ సముద్రంలో ఏర్పాటు చేసిన బోటింగ్ ను నేడు ఉదయం 11గంటలకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## కంటి వెలుగు శిబిరం విజయవంతం



**గద్వాల టౌన్,జనవరి 24 ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేప ట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం సంగాల గ్రామంలో విజయ వంతంగా ముగిసిందని డాక్టర్లు మనస్విని, రాజు తెలిపారు. ఈనెల 19 నుండి ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం మంగళవారంతో నాలుగు రోజులు కొనసాగి ముగిసిందని తెలిపారు. గ్రామంలో మొత్తం 688 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 166 మందికి కంటి అద్దాలు ఇవ్వడం జరి గిందని తెలిపారు. అంతేకాక బుధవారం నుండి వీరాపురం గ్రామంలో ఐదు రోజులపాటు కంటి వెలుగు కార్యక్రమం ఉంటుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డా. రాజు, క్యాంపు మెడికల్ ఆఫీసర్ మనస్వినితో పాటు సూపర్‌వైజర్ విజయభాస్కర్, ఏఎన్ఎంలు రాధ, అరుణోదయ, కవిత, శకుంతల, బాల వెంకట్‌రెడ్డి, డీఈఓ జీశ్యాన్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

● స్టేట్ జాయింట్ సెక్రెటరీ సతీష్



మానవహారం నిర్వహిస్తున్న ఎబివిపి నాయకులు

**గద్వాల టౌన్, జనవరి 24 ప్రభాతవార్త:** ఎబివిపి అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని పాతబస్టాండ్ వైఎస్ఆర్ చౌరస్తాలో ఎబివిపి మానవహారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రెటరీ సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న 2,200ల కోట్ల స్కాలర్‌షిప్‌లు ఇంతవరకు విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకుండా విద్యార్థులను రోడ్లమీద పడేసిన పరిస్థితినేడు తెలంగాణ రాష్ట్రంలో కనబడుతుంది. అంతేకాకుండా సంక్షేమ హాస్టల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ గురించి హైకోర్టు జడ్జితో విచారణ జరిపించి నిందితులను కఠినంగా చర్యలు తీసుకుని శిక్షించాలని ఎబివిపి డిమాండ్ చేస్తుందన్నారు. కార్పొరేట్ కళాశాలలకు వత్తాసు పలుకుతూ ఇష్టానుసారంగా పెంచినటువంటి ఇంజనీరింగ్ ఫీజులను తగ్గించి ప్రభుత్వమే పూర్తి ఫీజురియాంబర్స్‌మెంట్ చెల్లించాలని ఎబివిపి డిమాండ్ చేసింది. అంతేకాకుండా ఈ రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు శిథిలావస్థకు చేరి పడిపోయే స్థితిలో తెలంగాణ రాష్ట్రంలో మనకు కనిపిస్తుంది. అదే విధంగా విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేక ఒకే బాత్‌రూంని కళాశాల మొత్తం ఉపయోగించుకునే స్థితిలో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం కళాశాలల పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి లక్ష ఉద్యోగాల నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఎబివిపి డిమాండ్ చేస్తుంది. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో 300ల గురుకులాల నూతన సొంత భవనాలు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నేడు తెలంగాణ రాష్ట్రంలో కనబడుతుందన్నారు. కావున వెంటనే 300ల గురుకులాల నూతన భవనాలను నిర్మించి కనీస మౌలిక వసతులను కల్పించాలని ఎబివిపి నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్, శ్వేతా, నగర కార్యదర్శి గణేష్,తేజ, వినోద్, ఓంకార్,పవన్, అనిల్, గణేష్, వెంకటేష్, నవీన్, అనిల్, విద్యార్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి : ఎంపిపి



బాలిక దినోత్సవం సందర్బంగా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి లింగమ్మ

**లింగాల, జనవరి 24 ప్రభాతవార్త:** బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంపిపి కె. లింగమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయంలో శ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిపి లింగమ్మ మాట్లాడూ బాలికలు అన్నింట్లో ముందుండి రాణించాలని కోరారు. కరాటే, ఆటల్లో విద్యలో రాణించాలని కోరారు. విద్యార్థులు పట్టుదలతో చదివినప్పుడే విద్యలో ముందంజలో ఉంటారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో కరాటేలో ప్రథమ స్థాయిలో గెలుపొందినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక ఆటల్లో నృత్యాలలో ఉపన్యాస, వ్యాసరచన తదితర వాటిలో రాణించాలని కోరారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ హాస్టల్లో నెలకొల్పి బాలికలకు విద్యలో రాణించేందుకు తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి మధ్యలో బడి మానేయకుండా కొనసాగించాలని, ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకోకూడదని కోరారు. తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసిల్దార్ మునిరొద్దిన్, డిసిడిఓ సూర్యచైతన్య, ఎస్‌వికె మండల కోఆర్డినేటర్ శ్రీనివాసులు,ఎస్ఓ శారద,ఎమ్మార్‌ఐ సీతారాం,ఎస్‌వికె కమ్యూనిటి ఆర్గనైజర్ ప్రమీల, వరవాసి కళ్యాణ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్న పూర్వ విద్యార్థులు

● ఆనందోత్సవాలతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో కలిసి ఉన్న 2003 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

**బిజినేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:** బిజినేపల్లి మండలం గంగారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 2022 ,03 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులకు ఘనస్వాగతం పలుకుతూ జ్యోతి ప్రజ్వలన, వందేమాతర గీతం ఆలాపన చేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ బ్యాచ్ విద్యార్థులు ఉపాధ్యాయులు శాలువాలతోపాటు మెమెంటోతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరిగా మాట్లాడుతూ పాఠశాలతో, ఉపాధ్యాయులతో తమకున్న సంబంధాలను గుర్తు చేసుకున్నారు. కుల మతాలకతీతంగా ధన, బీద అనే తేడా లేకుండా పదేళ్లపాటు ఒకే పాఠశాలలో కలిసి మెలిసి చదువుకుంటూ ఒకరి అవసరాలకు మరొకరు సహాయ సహకారాలు అందించుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. తప్పు చేసినప్పుడల్లా ఉపాధ్యాయులు దండించిన రోజులను తమ జీవితంలో మర్చిపోలేని రోజులని అన్నారు. ఆరోజుల్లో ఉపాధ్యాయులు దండించడం వల్లనే ఈ రోజు ఒకస్థాయిలో నిలిచామని వారి సేవలను ఎన్నటికి మర్చిపోమని ఉపాధ్యాయులను కొనియాడారు. పాఠశాల ప్రాంగణంలో ఆడిన ఆటలు, పాడిన పాటలు నేడు కళ్లకు కట్టినట్లు కనిసిస్తున్నాయని ఆనందోత్సవం వ్యక్తం చేశారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత పాఠశాల దేవాలయం అనే చోట ఉపాధ్యాయులతో పాటు తోటి మిత్రులను కలుసుకోవడం సంతోషంగా ఉందంటూ ఆనంద భాష్పాలతో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నాగిరెడ్డి, ఉపాధ్యాయులు మల్లయ్యగౌడ్, నాగరాజు, ప్రసాద్, కొండారెడ్డి, దైవాదీనం, గిరిజభాయ్, అలివేలమ్మ, రమాదేవి, లలిత పూర్వ విద్యార్థులు నరేష్, శివసాగర్, పార్వతిరెడ్డి, రామస్వామి,స్వాతి అదేవిధంగా ఎస్ఎస్‌సి 2003 బ్యాచ్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకవి గాయకుడు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## జంతు పోషణతో మానవ జన్మ సాఫల్యత



ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:** భూగోళంపై ఉన్న జీవ రాశులు, వృక్ష సంపదను ప్రేమతో కాపాడినట్లేతే మానవ జన్మకు సార్థకత చేకూరుతుందని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ మోతిరాంనాయక్, ఎస్పీ కె.మనోహర్‌లు అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో జిల్లా జంతు సంక్షేమ శాఖ సంస్థ, పశు వైద్య, పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జంతు సంక్షేమ పక్షోత్సవాల ర్యాలీని నిర్వహించారు. భూగోళంపై అనేక రకాలైన జంతువులు, పక్షులు, వృక్షాలు కొండలు, నదులు, సరస్సులు వృద్ది చెందాయని, అన్నింటిని కాపాడుకుంటేనే మానవులు జీవించగలరన్నారు. ప్రకృతికి భిన్నంగా ప్రవర్తిస్తే ప్రకృతి వైపరీత్యాలకు కారణమై అనేక రకాలైన జీవజాలం కనుమరుగవుతాయన్నారు. ప్రకృతి సమతుల్యత కోల్పోయినపుడు మానవ మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రకృతి జంతు జలాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైఉందన్నారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే జీవుల యెడల ప్రేమ, కరుణ, అలవర్చుకుంటేనే భావితరాలకు దిక్సూచిగా ంటారని వారు తెలిపారు. కార్యక్ర మంలో జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్థక శాఖ అధికారి డాక్టర్ జి.వి.రమేష్, అదనపు ఎస్పీ రామేశ్వర్, డీడీ గ్రౌండ్ వాటర్ రమాదేవి, డీఎఓ వెంకటేశ్వర్లు, డీఎఫ్ఓ లక్ష్మప్ప, అనిల్‌ప్రకాష్, డీఈఓ గోవిందరాజులు, కృష్ణారెడ్డి, హెచ్ఎం కుర్మయ్య, సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మహిబూబ్ సుభాని ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న గొంగళ్ల రంజిత్‌కుమార్

**ధరూర్, జనవరి 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ హజ్రత్ మహిబూబ్ సుభాని ఉర్సు ఉత్సవాల సందర్బంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షులు నెట్టెంపాడు గోవిందు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికి ఊరేగింపు చేపట్టారు. దర్గా దగ్గర రంజిత్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ కమిటి నాయకులు గొంగళ్ల రంజిత్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. తదనంతరం గౌరవాధ్యక్షులు ఎల్లప్ప ఇంటిలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మునెప్ప, గ్రామ నాయకులు గుడిసె శివన్న, రమేష్, మల్లేష్,నాగేష్, మాలింగప్ప,మాబన్న,వెంకటన్న, రంగస్వామితో పాటు మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, మండల కార్యదర్శి తిమ్మప్ప,లక్ష్మన్న, గోపాల్,కెటిదొడ్డి మండల నాయకులు అంజి, భీమన్‌గౌడ్, దొడ్డన్న, అంజి, గజేంద్ర, సామియేల్, వెంకటేష్, రాముడు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలిస్తున్న ఎంఈఓ లక్ష్మణ్ నాయక్

**వీపనగండ్ల,జనవరి 24 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల కల్వరాల, యుపిఎస్ గోపల్‌దిన్నె, పీఎస్ గోవర్ధనగిరి పాఠశాలలను మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ సందర్శించడం జరిగింది. కల్వరాల ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పెంచే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. అలాగే మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా చూడాలని ఉపాధ్యాయులను కోరారు. మన ఊరు మన బడికి సంబందించిన కల్వరాల, గోపల్‌దిన్నె, గోవర్ధనగిరి పాఠశాలలో మిగిలిపోయిన పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, భారతి, ఎం.శ్రీనివాసులు, సీఆర్పీ వెంకటేష్ లు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం అవగాహన



**ధరూర్, జనవరి 24 ప్రభాతవార్త:** ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి సంగీతలక్ష్మి, వ్యవసాయ మండల అధికారి శ్రీలత, ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్ డీలర్‌ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం గురించి డెమో ఇవ్వడం జరిగింది. ఇకముందు నుంచి అన్ని ఫర్టిలైజర్ లైసెన్స్‌లు రెన్యువల్ కావాలన్నా మొబైల్ నుండి రెన్యువల్ చేసుకోవచ్చున్నారు. అలాగే గోదాములు ఇంక్లూడింగ్ చేసుకోవచ్చని, అలాగే ఓ ఫామ్స్ పిసిలు కూడా అన్ని ఫోన్‌లోనే ఇంక్లూడింగ్ చేసుకోవడం గురించి వివరించారు. ఇకముందు నుంచి మధ్యవర్తులకు ఇవ్వకుండా మీ లైసెన్స్‌లు మీరే మొబైల్ నుండి రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపారు. ఆఫీస్ చుట్టు తిరగాల్సిన అవసరం లేదని, ఓఎల్ఎంఎస్ అనే యాప్‌లోనే మీ లైసెన్స్, ఫర్టిలైజర్, పెస్టిసైడ్, సీడ్స్ అన్ని కూడా ఈ యాప్ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే స్టాక్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు రాసుకోవాలని, ఎమ్మార్పీ రేట్లకంటే అధికంగా అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందరు విధిగా స్టాక్ రిజిస్టర్లు మెయింటెనెన్స్ చేయాలని అలాగే ఎప్పటికప్పుడు స్టాక్ ఎంట్రీ చేయాలని ఫర్టిలైజర్స్ అందరు పిఎపి మిషన్‌లో ఇంక్లూడింగ్ చేసుకుని స్టాక్ రిజిస్టర్‌లో ఎంట్రీ చేసుకోవాలని తెలిపారు. విధిగా ఎప్పటికప్పుడు చెకింగ్ చేస్తుంటానని అందరికి తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయాలని తెలిపారు. ఈ సమావేశానికి అన్ని మండలాల ఏఓలు, మండల ఫర్టిలైజర్ డీలర్లు అందరు హాజరయ్యారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలం గుంతకోడూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతటి ఎల్లయ్య మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధ న్‌రెడ్డి పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పిం చారు. కార్యక్రమంలో తాడూర్ జెడ్పీటీసీ రోహిణిరెడ్డి, సీనియర్ నాయ కులు బాలగౌడ్, నాయకులు లక్ష్మయ్య,మాధవి, కృష్ణయ్య,పాండు,కోటయ్య, సుల్తాన్, అర్జున్, సత్యం, భీముడు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ ఆర్థిక సాయం



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి24 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని నగరగడ్డకు తాండకు చెందిన రాత్లావత్ ధూళి ప్రమాదవశాత్తు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఫౌండేషన్ సభ్యుల ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ దశరథ్‌నాయక్‌తో కలిసిఫౌండేషన్ సభ్యులు మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు.మృతురాలి కుటుంబానికి ఐక్యత చైర్మన్ అన్ని విధాలుగా అండగా ఉంటారన్నారు. కార్యక్రమంలో లాలు నాయక్, భక్త్య నాయక్, లోకిలాల్, వినోద్, శంకర్, లక్ష్మణ్, గాయత్రీ, నరేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో ప్రావీణ్యత సాధించాలి



పాఠశాలలో కేక్ కట్ చేసి బాలికల దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

**ఖిల్లాఘణపురం,జనవరి 24 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాలలో బాలికల దినోత్సవం సందర్భంగా మంగళవారం సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాలికల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థినులచే కేక్ కట్ చేయించి బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. బాలికలు అన్ని రంగాల్లో ప్రావీణ్యత సాధించాలని ఆకాంక్షించారు. చదువు నేర్పిన గురువులను మరవకూడదని అన్నారు. చదువుకున్న స్కూల్ ను, మన స్నేహితులను మరవకూడదని తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం గురువులు నిరంతరం శ్రమించాలని ఆకాంక్షించారు. ప్రస్తుతతరుణంలో బాలుర కంటే బాలికలదే పైచేయి ఉందని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ఎదగాల్సిన అవసరం ఎంతైన ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు శోభరాణి, శారద, అరుణ, జ్యోతి, సుధ, కృష్ణవేణి, వేదవతి, జయశ్రీ, రూప, సుమలత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు అభిమన్యురెడ్డి ఆర్థిక సాయం



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**రాజాపూర్, జనవరి 24 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని బోడగుట్ట తండాకు చెందిన నేనావత్ తావుర్యానాయక్ (73) అనారోగ్యంతో మరణించాడు. వారి మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామ ర్శించి రూ.5 వేలఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌సేవ్యానాయక్, మోహన్‌దాస్, మాధుర్యనాయక్, ప్రవీణ్, బాలు,సంతోష్, రమేష్, దేవ్‌సింగ్,నరేందర్,తండావాసులు, బిఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులుగా నాగభూషణం ఏకగ్రీవంగా ఎన్నిక



**వెల్దండ, జనవరి 24 ప్రభాతవార్త:** టీఎస్ యూటీఎఫ్ వెల్దండ మండల శాఖ అధ్యక్షులుగా 5వ సారి నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా బి.రవి (2వ సారి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నాగభూషణం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన బదిలీల, పదోన్నతుల ఉత్తర్వులను స్వాగతిస్తున్నామని, 317 బాధితులకు స్పౌజ్ కేసులకు న్యాయం చేయాలని కోరారు. టీఎస్ యూటీఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమ బాధ్యతలను, విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రభుత్వం 4 డీఎలలో కనీసం 3 డీఎలను ప్రకటించేలా ఉద్యమించాలన్నారు. మం డల కోశాధికారిగా వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా అలివేలు, వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.నూతన కమిటీ సభ్యులను ఉపాధ్యాయులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీ ఎఫ్‌రాష్ట్ర కమిటీబాధ్యులు చిన్నయ్య, బాలరాజు, నెహ్రుప్రసాద్, రాజ శేఖర్, పవన్, ఆనంద్, సాగర్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**వీపనగండ్ల,జనవరి 24 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన బత్తుల కృష్ణయ్య గత కొన్ని నెలల క్రితం బైక్ పై కిందపడి ఇంకా పూర్తిగా కోలుకో లేని కృష్ణయ్యను రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష రావు మంగళవారం కృష్ణయ్య ను ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసున్నారు. వారి ఆరోగ్యం మెరుగుపడాలని మనోధైర్యాన్ని నింపారు. మెరుగైన చికిత్సకు తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హైదారాబాద్ నిమ్స్‌ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మం డల అధ్యక్షులు గోదాల బీరన్న యాదవ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకటరెడ్డి, వార్డు మెంబర్ ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

# అంతరాష్ట్ర దారి దోపిడీ దొంగల అరెస్టు

▶▶ఆరు మంది నిందితులు అరెస్టు

▶▶మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అపూర్వరావు

**వనపర్తి ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:** మహారాష్ట్ర లో షోలాపూర్ జిల్లాకు చెందిన ఆడమ్ గావ్, హడ్డి ప్రాంతానికి చెందిన పార్ధితెగ మట తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, రాష్ట్రాల్లో జాతీయ రహదారి 44 పక్కన గల చిన్న పట్టణాలలో షట్టర్ లిఫ్టింగ్ వ్యాపార సముదాయాలలో అర్ధరాత్రి దొంగతనాలు చేస్తూ అందులో ఉన్న క్యాష్ కౌంటర్ లో డబ్బులు విలువైన వస్తువులను తీసుకోని దూరప్రయాణాలు చేసే వారు. గత 8నెలల నుండి ఉమ్మడి రాష్ట్రాల్లో సుమారుగా 30 పోలీస్ స్టేషన్ ల పరిధిలో, కర్ణాటక, కేరళ రాష్ట్రాల పరిధిలో వరుసగా షట్టర్ లిఫ్టింగ్ చేసి షాప్‌లో డబ్బు, విలువైన వస్తువులు దొంగలిచేవారని మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అపూర్వరావు తెలిపారు. పెబ్బేరు పట్టణంలో తేదీ 11/09/2022 అర్ధరాత్రి లక్ష్మీ దుర్గ హార్డ్‌వేర్ షోరూం లో షట్టర్ లిఫ్టింగ్ చేసి రూ14వేలు, షాప్ సమీపంలో ఉన్న బాలాజీ హోమ్ నీడ్స్‌లో షట్టర్ లిఫ్టింగ్ చేసి రూ.1వెయ్యి నగదును దొంగలించారు. దానిపై పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదె చేయడం జరిగింది. తేదీ 04/12/2022 అర్ధరాత్రి మహాలక్ష్మీ వైన్‌షాప్ లో షట్టర్ బ్రేక్ చేసి క్యాష్ కౌంటర్ లో నగదు సుమారు రూ.96వేలు దొంగలించారని ఆమె తెలిపారు. ఈ కేసులను చేదించడం కోసం వనపర్తి జిల్లా ఎస్పీ అపూర్వరావు ప్రత్యేక పర్యవేక్షణలో సీసీఎస్ టీం కు అప్పగించడం జరిగింది.

**కేసు చేదించిన విధానం:** మంగళవారం పెబ్బేరు పట్టణ శివారులో ఉన్న తోమాలపల్లి దగ్గర పెబ్బేరు ఎస్ఐ రామస్వామి, సీసీఎస్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక వాహనం టావెరా మెహికల్ నెంబర్ ఎమ్‌హెచ్ 13ఎ 4472 గుర్తించిన వెంటనే అనుమానం రాగానే వెంటనే వారిని విచారించగా సరైన సమాధానం ఇవ్వకుండా అక్కడి నుండి పారోపోవడానికి ప్రయత్నిస్తుండగా వెంటనే వారికి అదుపులోకి తీసుకోని విచారించగా వారు చేసిన నేరాలు ఒప్పుకున్నారు.

**కేసులలో నేరస్థుల వివరాలు:** ఎ-1 రాజు శంకర్ కాలు తండ్రి శంకర్ కాలె వయస్సు 50 సంవత్సరాలు, కులం పార్ధి, నివాసం ఆదంగం హుద్ధి, షోలాపూర్, మహారాష్ట్ర, ఎ-2 విజయ్ రామ కాలె తండ్రి రామ కాలె 30 సంవత్సరాలు, ఎ-3 గణపతి శివాజీ కాలె తండ్రి శివాజీ కాలె 42 సంవత్సరాలు, ఎ-4 సంజీవ్ ఉమ్మడి పవర్ తండ్రిఉమ్మజీ పవర్ 35 సంవత్సరాలు, ఎ-5 సయూమ్ సలీం షేక్ 35సంవత్సరాలు కులం ముస్లిం, డ్రైవర్, ఎ-6 అంభదాస్ రామచంద్ర రనబకంటె తండ్రి రామచంద్ర రనమకంటె 49 సంవత్సరాలు డ్రైవర్, బీజాపూర్ నాక, షోలాపూర్ మహారాష్ట్ర, ఎ-7 సక్కుబాయి భర్త రాజు శంకర్ కాలె 45 సంవత్సరాలు, ఎ-8 షేశం 35 సంవత్సరాలు, ఎ-9 కుమారి లక్ష్మీ తండ్రి రాజు శంకర్ కాలె 16 సంవత్సరాలు.

**నేరం చేసిన విధానం:** ఎ-1 రాజు శంకర్ కాలె మహారష్ట్రలో షోలాపూర్ జిల్లాకు చెందిన ఆడమ్ గావ్ పార్ధి తెగకు చెందిన ముటాకు చెందిన వ్యక్తి ఇతను కూలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు. సంపాదించే డబ్బులలో జూదం, జల్సాలు, మద్యానికి అలవాటు పడి గత సంవత్సరం క్రితం ఒక కధనం ప్రకారం తన భార్య సక్కు బాయి, కూతురు కుమారీ లక్ష్మీ, మరదలు షేశ, దగ్గరి బంధువులు విజయ్ కాలె, గణపతి కాలె, సయ్యూం సలీం షేక్, దూరపు బంధువులను తీసుకోని కుటుంబ సభ్యులుగా కనపరుస్తూ, విహారయాత్రలకు వెళ్లే విధంగా ఎవరికి అనుమానం రాకుండా తగిన కవర్ స్టోరీ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అపూర్వరావు

ఉపయోగించి ప్రయాణం చేసే వారు. ఒక కిరాయి వాహనం అద్దెకు తీసుకోని జాతీయ రహదారి 44 పక్కన గల చిన్న చిన్న పట్టణాలలో ఉదయం మహిళలచే రెక్కి నిర్వహించి అర్ధరాత్రి అయ్యాకా వారి కథనం ప్రకారం వ్యాపార దుఖానాలు, మద్యం షాప్ లలోనేరస్తులు వాహనంలో దిగి వారు షట్టర్ లిఫ్టింగ్‌కు ఉపయోగించే పని ముట్టు తీసుకోని దిగేవారు. తర్వాత ఎ-6 అంభదాస్ రామ చంద్ర రనకంబె వాహనం తీసుకోని 2,3 కీమీ దూరంలో వాహనంలో ఎ-7, సక్కుబాయి, ఎ-8 షేశ, ఎ-5 సయ్యూమ్ సలీం షేక్ లు షట్టర్ లిఫ్టింగ్ చేసి ఆషాప్ కౌంటర్ లో ఉన్న డబ్బులు విలువైన వస్తువులు తీసుకోని ఎ-1, ఎ-7కు ఫోన్ చేసి తిరిగి మళ్లీ ఎ-1 నుండి ఎ-5 ఉన్న స్థలం దగ్గరికి వచ్చి వారిని ఎక్కించుకోని పారిపోయేవారు ఇలా గత సంవత్సరం మే 2022 నుండి ఇప్పటివరకు 18/01/2023 వరుసగా దాదాపు ఆరు నుండి ఏడు రోజులు ఉమ్మడి రాష్ట్రంలో షట్టర్ లిఫ్టింగ్ చేస్తూ తిరిగి వారి ప్రాంతాలకు వెళ్లేవారు. మళ్లీ 10 నుండి 15 రోజుల విరామం తీసుకోని మళ్లీ వారి పథకం ప్రకారం వచ్చేవారు. మే 2022 నుండి ఇప్పటివరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని సీసీ కుంట, దేవరకద్ర, కర్నూలు జిల్లాలో స్తంటోనపురం, ఎమ్మిగనూరు, మామిడాలపాడు, నంద్యాల, మాధవరం, చాగలమర్రి, సున్నిపెంట, ఓర్వకల్లు, అనంతపూర్ జిల్లాలో రాప్తాడు హిందూపూర్, చిత్తూరు జిల్లాలో తుకివరం, రేణిగుంట, కడప, నెల్లూరు, సెట్టింగుంట, దువ్వూరు, రైల్వే కోడూర్, పొద్దుటూరు, కాజీపేట, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి, కల్వకుర్తిచ కొల్లాపూర్, దోమల పెంట, వికారాబాద్, తాండూర్. చేవెళ్ల, షాబాద్, షాద్‌నగర్, సైబరాబాద్, కర్ణాటక, కేరథ రాష్ట్రాల్లో నేరాలు చేసినట్లు ఆమె వివరించారు. నేరాన్ని చేదించిన సిబ్బంది వనపర్తి అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, సీసీఎస్ సీఐ శ్రీనివాసుచారి ఆధ్వర్యంలో మానవీయ, సాంకేతిక పరిజ్ఞానంతో సీసీఎస్ ఎస్ఐ హృషికేశ్, పెబ్బేరు ఎస్ఐ రామస్వామి, పెబ్బేరు 2వ ఎస్ఐ అంజద్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, తిరుపతి రెడ్డి. కానిస్టేబుల్ సమరసింహారెడ్డి, ఐటీ సెల్ కానిస్టేబుల్ మురళి, గోవిందు, రవి, మురళి, డ్రైవర్ మల్లికార్జున్ లతో కలిసి చాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకున్నందుకు ఎస్పీ అభినందించారు.

## అందరికి కంటి వెలుగును చేపట్టాలని వినతి



**ఇటిక్యాల, జనవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లలకు కూడా కంటి వెలుగు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టాలని అలా కాకుండా ఓట్ల కోసమే 18 సంవత్సరాల పైబడిన వారికి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని బీఎస్పీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో తహసిల్దార్ సుబ్రహ్మణ్యంకు అందరికి కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించాలని కేవలం ప్రభుత్వం ఓటుహక్కు ఉన్న వారికే కంటి వెలుగులో ప్రాధాన్యం కల్పిస్తుందని ఒక్క సంవత్సరం నుండి 17 సంవత్సరాల వయసు గల వారికి కూడా కంటి చూపులో ఇబ్బందులు ఉన్నాయని అలాంటి వారికి ప్రభుత్వం అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. కంటి వెలుగు కార్యక్రమం కోసం తెలంగాణ ప్రభుత్వం 250 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని ఇందులో చిన్నపిల్లల వాటా ఎక్కడా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం పునరాలోచించి సంవత్సరం దాటి 17 సంవత్సరాల వయసు గలవారికి కూడా కంటి వెలుగు కార్యక్రమం చేపట్టి అందరికి న్యాయం చేయాలని బీఎస్పీ పార్టీ నాయకులు తహసిల్దార్ సుబ్రహ్మణ్యంకు వచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసన్న, దుబ్బన్న, రాజు తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణాలకు రూ. 5కోట్ల నిధులు మంజూరు



మండల పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావు

**ఇటిక్యాల, జనవరి 24 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలో ఏడు మండలాలలో గ్రామాలలోని అంతర్గత రోడ్ల స్థానంలో సిసి రోడ్ల నిర్మాణాలకు తెలంగాణ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ. 5కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మండల పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావు తెలిపారు. రెండు రోజుల క్రితం సిసి రోడ్ల నిర్మాణాల కోసం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఇటిక్యాల మండలంలో వల్లూరు గ్రామంలో 10 లక్షలు, సాతర్లలో 10 లక్షలు, చాగాపురంలో 10 లక్షలు, వావిలాలలో 10 లక్షలు, పెద్దదిన్నెలో 10 లక్షలు, ఉదండాపురంలో 10 లక్షల రూపాయల నిధులు, అదేవిధంగా షేక్‌పల్లి, కొండేరు, తిమ్మాపూర్, బీచుపల్లి, గార్లపాడు, వేముల, ఇటిక్యాల, షాబాద్, ధర్మవరం, పుటాన్ దొడ్డి, బట్లలదిన్నె, సాసనూలు, శివనంపల్లి గ్రామాలకు 5 లక్షల రూపాయల చొప్పున మంజూరు అయినట్లు ఏఈ పాండురంగారావు తెలిపారు. అదేవిదంగా మానవపాడు 10 పనులకు గాను 50 లక్షల రూపాయలు, రాజోలి మండలానికి 8 పనులకు 40 లక్షల రూపాయలు, ఉండవల్లి మండలానికి 11 పనులకు 55 లక్షల రూపాయలు, వడ్డేపల్లి మండలానికి ఏడు పనులకు 35 లక్షలు, అలంపూర్ మండలానికి 8 పనులకు 50 లక్షలు, మొత్తం అలంపూర్ నియోజకవర్గంలో 100 సిసి రోడ్ల నిర్మాణ పనులకు గాను 5 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనట్లు మార్చి 31వ తేదీల్లోగా సిసిరోడ్ల నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉంటుందని ఏఈ పాండురంగారావు తెలిపారు.

## అనుమానాస్పదంగా డా.బాలకిష్టయ్య విగ్రహం ధ్వంసం



బాలకిష్టయ్య విగ్రహం దగ్గర ఆందోళన చేస్తున్న అఖిలపక్ష నాయకులు

**వనపర్తి టౌన్, జనవరి 24 ప్రభాతవార్త:** వనపర్తి నడిబొడ్డున కమాన్ చౌరస్తాలో ఉన్న డా.బాలకిష్టయ్య విగ్రహం రాత్రిపూట ధ్వంసం కావడం పలు అనుమానాలకు దారితీస్తుందని ఇది దుండగులు చేసిన పనా లేక ప్రమాదమా వెంటనే దీనిపై కఠిన చర్యలు తీసుకోని విగ్రహాన్ని యధాస్థితిని తేవాలని అచలపక్ష ఐక్యవేదిక, అభిమానులు బాలకిష్టయ్య విగ్రహం దగ్గర ఆందోళన చేయడం జరిగింది. చుట్టుపక్కల కెమరాలు వంచివేసి చేసిన చర్యలు అనుమానాస్పదంగా ఉన్నాయి కనుక కూడలిలో ఏర్పాటు చేసిన కెమరాలు పనిచేస్తలేవని గమనించిన దుండగులు ఈ పని చేసి ఉంటారని అక్కడ గుమిగూడిన అభిమానులు ఆరోపిస్తున్నారు. కనుక పోలీసులు ఈ చర్యలను విచారించి దుండగులపైతగినచర్యలు తీసుకోవాలనిఅచలపక్ష ఐక్యవేదిక, బాలకిష్టయ్యగారిఅభిమానులు కోరుతున్నారు.

## జనసేన వనపర్తి జిల్లా అధ్యక్షునికి రోడ్డు ప్రమాదం



రోడ్డు ప్రమాదానికి గురైన ముకుంద నాయుడు

**వనపర్తి క్రైమ్, జనవరి 24 ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కొండగట్టు పర్యటనలోకు వనపర్తి జిల్లా నుండి భారీ ఎత్తున బయలుదేరిన జనసేన జిల్లా అధ్యక్షుడు ముకుంద నాయుడు అడ్డాకుల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. సామాచారం అందుకున్న వనపర్తి జన సైనికులు హుటాహుటిన ప్రమాస్థలానికి చేరుకొని ముకుంద నాయుడుని వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది. అనంతరం మెరుగైన వైద్యంకోసం కర్నూలుకు తరలించడం జరిగింది.

## వనపర్తి జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలుగా భాగ్యమ్మ ఎన్నిక



**ఖిల్లాఘణపురం, జనవరి 24 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలుగా ఘనపూర్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వి.భాగ్యమ్మ ఎంపికైనట్లు మంగళవారం ఐకెపిఎపిఎం నాగ మణి తెలిపారు. వనపర్తి జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు భాగ్యమ్మ మాట్లాడుతూ జిల్లాలోని మహిలందరి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షరాలుగా ఎంపిక కావడానికి సహకరించిన జిల్లాలోని మహిళా సమైక్య సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ ఆర్థిక అభివృద్ధి పొందాలని ఆకాంక్షించారు. డీఆర్‌డీఏ మహిళా సమైక్య సభ్యుల సమన్వయంతో మహిళలను వృద్దిలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య ఏపీఎం నాగమణి, సీసీలు కురుమూర్తి, ఖాదర్‌చ శోభ మహజాళా సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో నాగార్జున యూరియా, ఎరువులు

**అడ్డాకుల, జనవరి 24 ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతులకు నాగార్జున యూరియా ఎరువులు 600 బ్యాగులు అందుబాటులో ఉన్నాయని సహకార సంఘం చైర్మెన్ ఎం.జితేందర్ రెడ్డి తెలిపారు. కావలసిన వారు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ బుక్ జిరాక్స్ తీసుకోని సింగిల్‌విండో కార్యాలయంలో సంప్రదించాలి. నాగార్జున యూరియా బ్యాగ్ ధర రూ.270 మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఈ అవాకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## రేపు మండల కేంద్రంలో ఉచిత పశువైద్య శిబిరం

**పాన్‌గల్, జనవరి 24 ప్రభాతవార్త:** ఆతీయ సేవా పథకం ద్వారా రేపు మండల కేంద్రంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల పశువైద్యాధికారి డా, శ్యామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పశువైద్య శిబిరానికి పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ కళాశాల నుండి ప్రొఫెసర్లు, చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఎదకు రాని పశువులు, చూడి పశువుల నిర్ధారణ, వివిధ ఆరోగ్య సమస్యలను అనుభవం గల ప్రొఫెసర్లు పరీక్షిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాన్‌గల్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల పశు యజమానులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## విద్యార్థులను సన్మానించిన మంత్రి

**వనపర్తి టౌన్, జనవరి 24 ప్రభాతవార్త:** ఈనెల జనవరి 28, 29 ఉత్తరప్రదేశ్, లక్నోలో జరిగే జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు వనపర్తి జిల్లా నుండి కూరిగి జూనియర్ ఏజ్ గ్రూప్‌లో వివిధ బరువు విభాగాంలో మండల శివ నాయుడు 45 కేజీ గ్రూపులో, శ్రవంత్ రెడ్డి 48కేజీ గ్రూపు లో జాతీయ స్థాయిలో పాల్గొంటారని వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ ప్రభాకర్ గౌడ్ తెలిపారు. వనపర్తి జిల్లా నుండి జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విద్యార్థులను తన కార్యాలయంలో శాలువాలతో అభినందించారు. అదేవిధంగా మన రాష్ట్రానికి బంగారు పథకాలని తెచ్చి పేరు ప్రతిష్టతలు తేవాలపి ఆశీస్సులు ఇచ్చారు. వనపర్తి జిల్లా తైక్వాండో అధ్యక్షులు జి.స్వామి, ట్రెజరర్ వెంకటేష్, ఇల్లా తైంక్వాండో సభ్యులు సీనియర్ కోచ్ మహేష్, శివకృష్ణ, దీక్షిత్, మురళి, విద్యార్థుల తల్లిదండ్రులు జాతీయ స్థాయిలో పాల్గొనే విద్యార్థులను అభినందించారు.



## రెవెన్యూ అధికారులు భూ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

● ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ● సర్వసభ్య సమావేశంలో రెవెన్యూ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

**లింగాల, జనవరి 24 ప్రభాతవార్త :** రెవెన్యూ అధికారులు భూ సమస్యలు సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లింగమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో అనేక రైతుల భూములు ఇతరుల పేరిట పట్టాలు ఏయడం ఏంటని తహసిల్దార్‌ను ప్రశ్నించారు. వెంటనే తప్పులు పడిన భూములను నిజమైన రైతులకు పట్టాలు అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. అనంతరం పద్మనపల్లి ప్రాథమిక పాఠశాల భవనం త్వరగా పూర్తి చేసేవిధంగా చూడాలని ఎంపిపి లింగమ్మను ఆదేశించారు. చెన్నంపల్లి పాఠశాల భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో పాఠశాల గురించి నివేదిక పంపి మంజూరయ్యే విధంగా చూడాలని ఎంఈఓకు ఆదేశించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులకు అనుసంధానంలో పని చేయాలని కోరారు. అనంతరం సర్వ సభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపిపి కె.లింగమ్మ, సింగిల్‌విండో చైర్మన్ హనుమంతురెడ్డి, వైస్ ఎంపిపి నారాయణగౌడ్, ఎంపిడిఓ గీతాంజలి, తహసీల్దార్ మునిరొద్దిన్, ఎంఈఓ చంద్రుడు, ఆయా శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కందనూలు ప్రభుత్వాసుపత్రిలో దారుణం

-బాత్‌రూంలో శిశువు మృతదేహం లభ్యం

-నాలలో కుక్కి మూత పెట్టిన వైనం

-మరోసారి బయటపడిన సిబ్బంది నిర్లక్ష్యం



బాత్రూంలో లభ్యమైన శిశువు శవం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో అమానుష ఘటన చోటు చేసుకున్నది. ప్రసూతి వార్డులోని బాత్రూరంలో అప్పుడే పుట్టిన శిశు మృతదేహం లభ్యమైంది. దీంతో మరోసారి ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం బయటపడింది. సోమవారం ప్రసూతి వార్డుకు 18 మంది గర్భిణీలు ప్రసవం కోసం వచ్చారు. అందులో ఎనిమిది మందికి వైద్యులు సిజేరియన్ చేశారు. మరో ముగ్గురికి సాధారణ ప్రసవం చేశారు. బాలింతలకు ఏర్పాటు చేసిన వార్డులోని బాత్రూరంలో గుర్తు తెలియని వ్యక్తులు ఓ శిశువు మృతదేహన్ని నాలలో కుక్కి యదావిధిగా మూత బిగించారు. బాత్రూం నుంచి మురుగు నీరు వెళ్లకపోవడంతో శానిటేషన్ సిబ్బంది వచ్చి గమనించగా శిశువు మృతదేహం లభ్యమైంది. విషయం ఆసుపత్రి అధికారులకు తెలుపగా వారు పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు అనుమానించారు. ఈ సంఘటనతో నిర్వహణ లోపం, సిబ్బంది నిర్లక్ష్యం ఎలా ఉన్నదో తెలుస్తున్నది.

## బీఎస్పీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాత వార్త:** బీసీలను 70 ఏండ్లుగా పాలక ప్రభుత్వాలు మోసం చేస్తూ వారి హక్కులను కాలు రాస్తున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి కుమార్ పేర్కొన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 52 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ నుంచి ర్యాలీగా కలెక్టరేట్ వరకు వెళ్లి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ 7శాతం జనాభా ఉన్న ఈ బీసీలకు కేంద్ర ప్రభుత్వం 10శాతం రిజర్వేషన్స్ కల్పించిందని, మరీ బీసీలు ఏం పాపం చేశా రని ప్రశ్నించారు. బీసీలను ఈ దేశ పౌరులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు గుర్తించడం లేదని ఆరోపించారు. ఫిబ్రవరి 3న ప్రవేశ పెట్ట నున్న తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు 50శాతం బడ్జెట్ కేటా యించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిని కలెక్టరేట్ అధికారులకు అందించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు కొమ్ము శ్రీనివాస్‌యాదవ్; విద్యా రాణి, కాళ్లనిరంజన్, అరవింద్, అంతటి నాగన్న, రాంచదర్ తదితరులు ఉన్నారు.

## నల్లబ్యాడ్జీలతో నిరసన

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:** పండిట్, పీఈటీ జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 మండలాల్లో ఉన్న ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో పండిట్, పీఈటీలు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. పండిత్, పీఈటీలకు మద్దతుగా జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న సహ ఉపాధ్యాయులందరు కూడా మద్దతు తెలుపుతూ పండితులకు బాసటగా నిలుస్తూ నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసనలో పాల్గొనడం ఎంతో సంతోషదాయకరమని జేఏసీ నాయకులు విజయ్‌కుమార్, శ్రీనివాసులు తెలిపారు. అదే విధంగా పీఈటీలకు అప్‌గ్రేడ్ చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా గత మూడు రోజుల నుంచి రాష్ట్ర జేఏసీ నాయకులు ఇచ్చిన పిలుపులో భాగంగా నల్లబ్యాడ్జీలతో నిరసన చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పండిట్, పీఈటీ జేఏసీ నాయకులు శ్రీనివాసులు, శేఖర్, శేఖర్‌బాబు తదితరులు ఉన్నారు.

## మంత్రి కాన్వాయ్‌కు తప్పిన ప్రమాదం



మంత్రి ప్రయాణించే వాహనం అద్దం పగిలిపోయిన దృశ్యం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజ్‌రెడ్డి మంగళవారం నారాయణ పేట జిల్లాలో మంత్రి కెటిఆర్ పర్యటనకు వెళ్తుండగా అమరచింత దాటిన తర్వాత జక్లేర్ సమీపంలో చెరువు కట్టపైకి వెళ్తున్న వరికోత మిషన్ అదుపుతప్పి వెనక్కి వచ్చింది. అదే సమ యంలో అటు వెళ్తున్న మంత్రి వాహనం మీదకు వచ్చింది. డ్రైవర్ సమయస్ఫూర్తితో ప్రమాదం తప్పి మంత్రి ప్రయాణి స్తున్న ఇన్నోవా వాహనం చివరి సీటు చిన్న అద్దం పగిలింది. వరికోత మిషన్ డ్రైవర్ పరిస్థితిని అర్థం చేసుకున్న మంత్రి వరికోత మిషన్‌ను అక్కడినుండి పంపించ డంతో పాటుఎలాంటి చర్యలు తీసుకోవద్దని, ఎలాంటి ఇబ్బంది పెట్టవద్దని పోలీసులను ఆదేశించి నారాయణపేట పర్యటనకు వెళ్లిపోయారు.

## బాలికలకు అండగా నిలుద్దాం!

**కల్వకుర్తి, జనవరి 24 ప్రభాతవార్త:** సమాజంలోని బాలికలపై చిన్నచూపు వద్దని బాలికలకు అండగా నిలుద్దామని లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు లయన్ కలిమిచెర్ల రమేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు ఆటలు, ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి దుగ్గి వెంకటేష్, మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, పస్పుల రాఘవేందర్, ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఉన్నత పాఠశాలలో మోడల్ క్లాస్ రూం ఏర్పాటు

**అలంపూర్, జనవరి 24 ప్రభాతవార్త:** మానవపాడు మండలంలోని జల్లాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు వెంకన్న తన సొంత డబ్బులు వెచ్చించి మోడల్ క్లాస్ రూం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య ముఖ్య అతిథిగా హాజరై మోడల్ క్లాస్‌రూమ్‌ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు ఉపాధ్యాయుడు వెంకన్న చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ సరిత సహచర ఉపాధ్యాయులతో కలిసి వెంకన్నను శాలువాతో సత్కరించారు. అలాగే పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని జడ్పీ చైర్‌పర్సన్ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శారీరకంగా ధృఢంగా ఉండాలి

**నవాబ్‌పేట, జనవరి24 ప్రభాతవార్త :** విద్యార్థులు నేటికాలంలో ధృడంగా ఉండాలని కొల్లూరు సర్పంచ్ సౌజన్య రఘు అన్నారు. మంగళవారం మండల పరిధిలో కొల్లూరు గ్రామంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కరాటే క్లాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటినుండి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అలాగే మండలంలోని లింగంపల్లి, తీగలపల్లి గ్రామాల్లో కరాటే క్లాసులు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్, నర్సింహచారి, కరాటే కోచ్ బాలరాజు, నర్సింహులు, పాండురంగయ్య చారి, మల్లయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనవచండీ మహాయాగం

**గద్వాల టౌన్, జనవరి 24 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన శ్రీ నవచండీ యాగం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ మంగళవారం హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా అర్చకులు ఆయనకు స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి, వేద పండితులు చైర్మన్ కేశవ్‌ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో పట్టణ ప్రజలు, రైతులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబురామన్‌గౌడ్, కౌన్సిలర్ నాగరాజు, త్యాగరాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంజిత్, అర్చకులు ప్రాణేష్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరులో ఉద్రిక్తత

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:** పాలమూరు జిల్లాలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ వద్ద బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరుగుతుండగా, అదే టైంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపాలని మంగళవారం మధ్యాహ్నం 2 గం.లకు సమావేశం జరుగుతున్న ప్రాంతంలో ధర్నాకు దిగారు. నాయకులు పెద్దఎత్తున చేరి బిజెపి లీడర్లు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపాలని నినాదాలు చేశారు. ఇదే టైంలో సమావేశంలో లంచ్ బ్రేక్ ఉండడంతో బిజెపి కార్యకర్తలు బయటకు వచ్చారు. ఈక్రమంలో ఎమ్మార్పీఎస్, బిజెపి నాయకులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. కర్రలు చేత పట్టుకుని దాడులకు తెగబడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. ఇరువర్గాల దాడిలో కొందరు పోలీసులకు గాయాలయ్యాయి. కొందరు ఆందోళన కారులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

## ఘనంగా బాలికల దినోత్సవ కార్యక్రమం

**కెటిదొడ్డి, జనవరి 24 ప్రభాతవార్త:** కెటిదొడ్డి మండలానికి సంబంధించిన ఎస్టీ గురుకుల పాఠశాల గద్వాలలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కెటిదొడ్డి మండలం ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి మనోరమ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మహిళల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని పేద విద్యార్థులకు మెరుగైన విద్యనందించడం కోసం తెలంగాణ రాష్ట్రంలో విరివిగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకుని అభివృద్ధిలోకి రావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ సురేష్, గద్వాల ఏఎస్పై వెంకటేష్‌గౌడ్, భరోసా టీం నుంచి శ్వేత, కవిత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంధ్య, జిల్లా బాలల పరిరక్షణ కమిటి ఓఆర్‌వి లక్ష్మీదేవి, కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థినిలు, బిఆర్ఎస్ నాయకులు చక్రధర్‌రావు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

**గండీడ్, జనవరి 24 ప్రభాతవార్త:** గండీడ్ మండల పరిధిలోని నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని కంటి సమస్యలతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగును పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది అందరు సమయానికి హాజరై శిబిరానికి వచ్చే ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన వంటి అద్దాలను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోస్గి హనుమంతు, ఎంపిటిసి బాలయ్య, కో ఆప్షన్ మెంబర్ సలీం, తహసీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ ఉపేందర్‌రెడ్డి, డా. చంద్రశేఖర్ వారి సిబ్బంది, ఆశ వర్కర్‌లు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## మన్యంకొండ బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారు

**దేవరకద్ర, జనవరి 24 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారైంది. ప్రతి ఏడాది స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతాయి. అందులో భాగంగానే ఈ నెల 31 నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు మంగళవారం విలేకరులకు విడుదల చేసిన ఓ ప్రకటనలో దేవస్థానం చైర్మెన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూధన్‌కుమార్, ఈఓ శ్రీనివాసరాజులు ఈ విషయాన్ని తెలిపారు. ఫిబ్రవరి 18 వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు.

**5న అలివేలుమంగతాయారు బ్రహ్మోత్సవాలు..**

మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం దిగువకొండ వద్ద వెలసిన శ్రీ అలివేలుమంగతాయారు అమ్మవారి బ్రహ్మోత్సవాలను మార్చి 5న నిర్వహిస్తున్నట్లు దేవస్థానం చైర్మెన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూధన్‌కుమార్, ఈఓ శ్రీనివాసరాజులు తెలిపారు. ఉత్సవాలలోని ప్రధానఘట్టమైన అమ్మవారి తిరుకళ్యాణ మహోత్సవాన్ని మార్చి 7న నిర్వహిస్తామన్నారు.